Reg. No. 1118. విడిపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Wednesday, 22-9-43 No. 146

వేయి మైళ్ల యుద్ధరంగంలో 50 లక్షల సోవియటుసేనలు

కీవు, స్మాలెంస్కులవైపుకు రష్యను పురోగమనం

మాస్కో, సెప్టెంబరు 21:—

రష్యను సేన ముమ్మొనవటాలములు దక్షిణమున కీవునగరమునకు 25 మైళ్లలో నున్నవి. ఉత్తరమున స్మాలెంస్కు నగరమునకు 18 మైళ్ల దూరంలో రష్యను సేనలు ఉన్నవి. రష్యాలో 1,000 మైళ్ల పొడుగున విస్తరించియున్న యానత్తు యుద్ధరంగంలో 50 లక్షల రష్యను సేన వేగంగా ముందుకు సాగిపోవుచున్నది.

నీపరునదిని రష్యనులు చేరి

దక్షిణరంగంలో కొస్సాకు తెగవారి ఆశ్వికదళములు తమసుర్రములకు నీపరునదిలో నీళ్లు త్రాగిస్తున్నారు. ఆ నదితీరమునకు సమీపపట్టణములు ఇంకా వారికి 10 మైళ్ల దూరములో ఉన్నవి. ప్లావోగ్రాడుకు పశ్చిమంగా యీ కొస్సాకు అశ్వికదళములు పోవుచున్నవి. నీప్రోపెట్రోస్కు నగరానికి జాపోర్జోకు మ్యాచున్న రైలుమార్గమును ఛేదించుటకు పోవుచున్నారు.

జాపోర్జోకును నీప్రోపెట్రోస్కు నగరానికిని రైలుమార్గసంబంధం లేకుండా చేయబడెను.

జాపోర్జో—మెలిటోపోలుపైపుగా రష్యనులు 10 మైళ్లు ముందుకు పోయి 70 జనావాసములను ఆక్రమించెను.

మరికొన్ని నగరాల ఆక్రమణ

డెస్నానదిని రష్యనులు దాటి మూడు రోజులు తీవ్రయుద్ధంచేసి చెరెంగోవు అనే ముఖ్యమైన పట్టణమును రష్యనులు పట్టుకొనిరి. డెస్నా నదీప్రాంతంలో ఇది ఎనుపగా ఉన్న పట్టణము.

నీపోపెట్రోస్కుపైపున రష్యనులు 10 మైళ్లు ముందుకు పోయి కాలాముఖ్యమైన కైవ్వేజంక్షను అను సైడింగ్కు ఆక్రమించిరి. నీప్రోపెట్రోస్కు జిల్లా ముఖ్య పట్టణమైన కోటిస్యాకానుకూడా ఆక్రమించిరి. సుమారు 80 జనావాసములను ఆక్రమించిరి స్వాసెవో రైలుజంక్షనుకూడా ఆక్రమించిరి.

పోల్టావాపైపుగా రష్యనులు 16 మైళ్లు ముందుకుపోయి 250 జనావాసములను ఆక్రమించిరి.

కీవునగరం పైపుగా రష్యనుసేనలు 12 మైళ్లు ముందుకు పోయి 240 జనావాసములను ఆక్రమించిరి.

గోమెలు పైపుగా రష్యనులు 12 మైళ్ల ముందుకు పోయి 270 జనావాసములను ఆక్రమించిరి.

రాస్లా పంజైపుగా రష్యనులు 6 మైళ్లు ముందుకు పోయి 130 జనావాసములను ఆక్రమించిరి.

స్మాలెంస్కుకు వ్యాయవ్యంగా రష్యనులు ముందుకుపోయి 100 జనావాసములను ఆక్రమించిరి. రష్యాలోని అన్నిరంగములలోను సెప్టెంబరు 20 తేదీని 33 జర్మను విమానములను 48 జర్మను టాంకు బండ నాశనమైనవి.

బ్రియాంస్కువద్ద జర్మనుసేనల వలాయనము

బ్రియాంస్కుకు పశ్చిమంగాను వైర్యతిగాను జర్మనుసేనలు తిరోగమనం సాగించుట కొరకై క్లైనియా ప్రాంతములో రష్యనులు వచ్చి నిరోధపడకుండా అడ్డగించుటకు జర్మను సేనలు కొన్ని యుంచబడెను. కాని ఆ ప్రయత్నం కొనసాగకుండా ఆకస్మికంగా రష్యనుసేనలువచ్చి ముందుపరుచెను.

స్మాలెంస్కు రంగం

స్మాలెంస్కునగర పరిసరంలో రోమునుండి పోయెడి పెద్దబాటమీదుగా రష్యను సేనముందుకు పోవుచున్నది. స్మాలెంస్కుకు ఈశాన్యంగా 18 మైళ్లలోఉన్న బరోనోవో పట్టణమునకూడా రష్యనులు దాటిరి.

కాలినిను రంగంలో కెలిజాను రష్యనులు ఆక్రమించిరి. ప్రైమెస్కు చాలా అభేద్యమైన పట్టణము. ఇది స్మాలెంస్కుకు వాయవ్యంగా ఉంది. సుపారోగోమ రష్యనులు జయించుటవల్ల స్మాలెంస్కు పరిసరమున నున్న దుర్గశ్రేణి రష్యను వశమైనది. మెర్సినో, డుకోస్చినా అను ముఖ్యస్థానములన్నీ స్మాలెంస్కు ప్రధాన ప్రాకారదుర్గశ్రేణిలోనివి. అవి చేజారుటను రష్యనుల వశమైనవి. రాస్లావలు నదిపుట పోవుచున్న రష్యనుసేన కూడా దక్షిణమునుండి స్మాలెంస్కుకు వచ్చుచున్నది. కాలినిను రంగంలోని రష్యనుసేన స్మాలెంస్కు పైపుకు ఉత్తరమునుండి వచ్చుచున్నది. అందువల్ల స్మాలెంస్కు నగరము చాలా ప్రమాదాస్థలోనే యున్నది.

జర్మను ప్రకటన

లండను, సెప్టెంబరు 21:—

నేటి జర్మను ప్రకటనలో యీ క్రింది రీతిగా కలదు:—

డెస్నానదీ తీరమునను స్మాలెంస్కు ప్రాంతంలోను జర్మనుసేనలు బలమైన రష్యను కాల్బలములతోను టాంకుదళములతోను పోరాడుచున్నవి.

భారతస్వాతంత్ర్యం

ప్రపంచానికంతా సంబంధించిన సమస్య

లండను, సెప్టెంబరు 21:—

ప్రపంచంలో అన్ని దేశాల వారున్ను భారత స్వాతంత్ర్యమును పరిత్రించేలాను ప్రచారం చెయ్యడానికి లండనులో యేర్పరచబడిన అంతర్జాతీయసంఘం అధ్యక్షుడున్ను పార్లమెంటు సభ్యుడున్ను యిన డబ్ల్యు. జి. కోవుగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

భారతదేశ స్వాతంత్ర్యము ప్రపంచానంతటికిన్నీ కూడ సంబంధించిన సమస్యయై, క్షత్రమండలిదేశాల రక్షణ భారతి స్వాతంత్ర్యమునిమీదనే ఆధారపడివుంది ఈ దేశాల రక్షణకు భారతదేశస్వాతంత్ర్యసేనాముఖ్యతమైనగారంటి అని మాసంఘంవారు గట్టిగా నమ్ముకున్నారు. మిత్రమండలిదేశాల వారిదివరకు ప్రకటించిన యుద్ధ ఆశయాలన్నిటిని వారు నిమ్మపటంగాను, యథార్థంగాను యిండియాకు కూడా వర్తింపజేయవలెనని కూడా మాసంఘంవారు కోరుతున్నారు. ఈ కోరికను సద్భావంతో బహిరంగపరచవలెనని మాసంఘంవారు అమెరికా దేశీయులవందరిని కోరుతున్నారు. (స్వ. వి.)

'పోప్'కు జర్మను బెదరింపు

న్యూయార్కు, సెప్టెంబరు 21:—

జర్మను అధికారము క్రింద పనిచేయుచున్న ఫాసిస్టు రేడియోస్టేషను, వెటికాను మందిరి, రోమన్ కాథలిక్ మతాచార్యుల కార్యాలయమును హెచ్చరించినటుల-న్యూయార్కు రేడియో ప్రకటించెను.

వెటికాన్ అధికారులు, జర్మనీపైనను ఇటలీయందలి ఫాసిస్టు ప్రభుత్వముపైనను ఉద్దేశపూర్వకముగ ప్రతికూల ప్రచారమునిర్వహించుచున్నారని, పై ఫాసిస్టురేడియో ఆరోపించెను. ఇట్టి విద్రోహచర్యలకు నిలయములను పూర్తిగ రూపుమాపెదము. అట్టి తీవ్రచర్యల వదలంబించ వలసిన పరిస్థితులను, వెటికాన్ అధికారులు కల్పింప కుందురని నమ్ముచున్నాము." అని ఫాసిస్టు రేడియో ప్రకటించెను.

వార్తాప్రసారం నిలిపివేయబడినది

వెటికాన్ రేడియో నేడు ఆకస్మికముగ వార్తల నిలపివేసి, తిరిగి అనుకూల పరిస్థితు లేర్పడినపుడు వార్తాప్రసారమును సాగించెదనని ప్రకటించెను.

ఇండియానుండి బియ్యం ఎగుమతి నిషేధించాలి

గ్రిగరీ కమిటీ సిఫార్సులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:—

ఆహారధాన్యముల ఉత్పత్తి రవాణా, పంపకములగూర్చి పరిశీలించ నియమింపబడిన విచారణసంఘపు సిఫార్సులు నేడు ప్రకటింపబడెను. సర్. థియోడర్ గ్రిగరీగారి సంఘమున కధ్యక్షత వహించిరి.

గ్రిగరీ కమిటీవారి క్రింది సిఫార్సులను గావించిరి. (1) సంగ్రామము ముగియు వరకు భారతదేశమునుండి ఎగుమతియగు వరకుకంటె దిగుమతి అగు సరకే ఎక్కువగ ఉండవలెనుగాని దిగుమతులమీంచి ఎగుమతి చేయరాదు. (2) కేంద్ర ప్రభుత్వమువారు కొంత ఆహారధాన్యముల కొనివిలువచేసి యుంచవలెను. 3. వ్యవసాయకుల నుండి ఆహార ధాన్యముల సంపాదించుటకుగాను, వ్యవసాయకులకు గావలసిన ఇతర సరకుల రకిలిగ తయారుచేయించి అందచేయవలెను. ఆయుధోత్పత్తి తరువాత, ఇట్టి వస్తువుల ఉత్పత్తికే ప్రాధాన్యత కొసగవలెను. అది వీలుగానిచో, ప్రభుత్వమువారు బంగారు, పండి మొదలగు లోహములను సేకరించి వ్యవసాయకులకు విక్రయింపవలెను. 5. పట్టణము లన్నిటియందును రేషనింగు అనులు జరుపవలెను. తల 1-కి ఒక పౌనుకు తక్కువగాకుండ బియ్యము కొసగవలెను. ఆహారధాన్యముల ఉత్పత్తి పంపకము వ్యవహారములు చూచుటకు భారత ప్రభుత్వమువారొక ప్రత్యేకశాఖ నేర్పరుపవలెను. ఈ విషయమున ఇతర శాఖల యొక్కయు, ప్రభుత్వముల యొక్కయు సహకారమును సంపాదించుటకు గాను ప్రత్యేకముగ నొక కేంద్రసంఘమును నియమింపవలెను. ఆహారధాన్యముల ధరల నిర్ణయము విషయమున కేంద్రప్రభుత్వమువారికే తుది మాటగ నుండవలెను. ఈ విషయములలో ప్రభుత్వమునకు సలహాచేయుటకు, వర్తకులనుండి ఆర్థికు ప్రతినిధులకు అధికారేతరసభ్యులగ నియమింపవలెను.

కెనాలు ప్రభుత్వం కోలుకోవలెనన్న యెడల, ఆహారధాన్యముల సంపాదించుటకు తగిన ఉపాయంబించు పద్ధతులను ముందుగ లాత్రిగ సవరించు కొనవలెనని కమిటీవారు సూచించిరి.

కమిటీవారి సూచనలను అయిదు తరగతులుగ విభజింపవచ్చును. (1) ప్రస్తుతి మున్న పన్నులను హెచ్చించుట. దేశమునందు ఉత్పత్తి యగు సరకు నందుబాటులోనికి తెచ్చుకొనుట. (3) అందిన సరకును సరి సమానముగ పంచుట (4) ధరలు హెచ్చు పండ చేయుట (5) పరిపాలనా యంత్రమును, కేంద్రరాష్ట్రీయ ప్రభుత్వముల సంబంధముల సంస్కరించుట. ఇందుకొత్తరగతిక్రింద గావింపబడిన సూచనలలో ఇండియానుండి ఇకమీద బియ్యము ఎగుమతిచేయరాదను సిఫార్సు ముఖ్యమైనది. అదిగాక మొదటిత్సరమున 15 లక్షల టన్నుల ఆహారధాన్యములను మరుసత్సరములలో 10 లక్షల టన్నులను దిగుమతిచేయుట కేర్పాటు లొనర్పవలెనని చెలిపిరి.

వెంటనే అమలు జరుపవచ్చు

సర్ గ్రిగరీగారు నేడుపత్రికావిలేఖరులతో సంభాషించుచు, తమ నివేదికయందలి సూచనల వెంటనే అమలు జరుపుటకు అధికారులకు ప్రబలమగు ఆటంకము లెచ్చియు నుండరాదనిరి. ఆహారధాన్యముల ఉత్పత్తి నధిక మొనర్చుట కుద్దేశింపబడిన సూచనలనుగురించి ప్రసంగించుచు, వాని ఫలితములు కొంత కాలమువరకు అందననియు అందుచే వాని వలన ప్రస్తుతి మెక్కువ ఉపయోగముండదనియు పల్కిరి.

సర్ పురుషోత్తమదాసు గారు, తన స్వీయాభిప్రాయమును కొన్నిటిని నివేదికకు అనుబంధముగ చేలుపుచు, ప్రభుత్వమువారింతవరకు అనుసరించుచున్న కంట్రోలు వలన, ప్రజలకు సౌకర్యము గల్గుట లేదనియు ధనికులు, యు. కె. సి. సి. వంటి ఎగుమతి సుప్రవ్యాపారస్థులు, సైనికశాఖ వారు మాత్రమే లాభము పొందుచున్నారనియు నుడివిరి. విదేశములనుండి వెంటనే గోధుమలు మొదలగు ఆహారధాన్యముల దిగుమతి చేయించవలెనని హెచ్చరించిరి.

ఐరోపాదండయాత్రకు ఆఫ్రికాయుద్ధం ప్రత్యామ్నాయంకాదు

త్వరలోనే బ్రిటను అమెరికా రష్యా ప్రతినిధుల సమావేశం జరుగును

యుబోట్ల ఉపద్రవం పూర్తిగ తగ్గదల—కామన్సుసభలో చర్చిలు సమీక్ష

వెస్టుమిన్‌స్టర్, సెప్టెంబరు 21 —

'ఫ్రాన్సులోగాని, పల్లపుదేశములలో గాని ఉన్న జర్మనులపై ఛానెల్ దైనుండి తిన్నగైన దండయాత్ర జరుపుటకు బదులు ఆఫ్రికన్ పోరాటము ప్రత్యామ్నాయమని నేను ఎన్నడునూ అనుకొనలేదు." అని ప్రధాని చర్చిల్ కామన్సుసభలో నేడు యుద్ధసమీక్ష చేయుచు చెప్పెను.

మనులోని విమోచనం

ముస్సోలినీ విమోచనను గూర్చి ఎరుకపరుచుచూ అతడు తప్పించుకు పోకుండు నట్లై బాడాగ్లియో ప్రభుత్వము ఎన్నియో కట్టుదిట్టములు చేసి, అతనిని తప్పించు యత్నములు జరుగునట్లో కాల్చివేయుటకుగూడా ఉత్తర్వులు చేసినదియు, కాని ఆకాశయోధుల బారినుండి రక్షించు ఏర్పాట్లుచేయలేదనియు కావలివారలు తమవిధుల నుల్లంఘించిరనియు విన్నవించిరి. యుద్ధరంగమున శత్రువుస్థితి మరింత అధ్వాన్నమైనట్లు మిత్రసేనలు ఉత్తరమునకు పురోగమించు చున్నట్లు విన్నటి వార్తలు వికసించుచున్నవని చెప్పి త్వరలోనే అమెరికా, రష్యా, బ్రిటను సమావేశము జరగనున్నదనిరి.

సెప్టెంబరు 18 వ తేదీ పూర్వము, కాల్బుమూసములలో కాకల మణుకలరుఎంచుచూ ఉత్తర అట్లాంటికులో ఒక్క వర్తకనౌక గాని మంపబడలేదని చర్చిలు చెప్పెను.

చర్చిల్ ఉపన్యాస వివరములు

చర్చిల్ ప్రధాని నిన్నటివరకు దనుతో పాటు మంత్రివర్గమున కూర్చుండిన ఖజానా మంత్రి సర్. కింగ్స్లీవుడ్ గారి మరణమునకు విచారమును తెలిపినమీదట యుద్ధగమనమును గూర్చి ఇటుల చెప్పిరి.

యుద్ధరంగమును కన్నెదుట చిత్రించవలెనన్న మనము ఆఫ్రికాలో అమెరికను బ్రిటిషు సేనలు దిగిన 8-11-1942 తేదీవరకు వెనుకకు పోవలెను. జర్మనీపై దాడికిది ప్రత్యామ్నాయముగ నేనెన్నడు ఎంచియుండలేదు. పైగా జర్మనీపై దబ్బుతీయుటకు మధ్యధరాప్రాంతమున త్రోత్తిరంగమును ప్రారంభించుట ప్రధానావసరమని పదే పదే చెప్పుచుంటిని. 15 మాసముల క్రితము ఆఫ్రికా ఆక్రమణ విజయవంతమగు వ్యూహ నిర్వహణము జరుపలేదు. 1942 జూన్‌లో నేను వాషింగటనులో నున్నపుడు టోబ్రుక్ పతనము, 80 వేల మిత్రసేనవష్టము, కెయిరో అలెగ్జాండ్రియాలకు నుప్పు, అటు కాకేసస్‌లో జర్మను విజృంభణ మిమ్ములను కలచివైచినవి. మాస్కోలో స్టాలిన్‌ను నేను చూచినపుడు జర్మను ఊగృతమును త్రోసివేసెదనని అతడు వాగ్దానమిచ్చి, ఇచ్చిన ప్రకారము జరిపితీరెను. ఇటు రోమెల్ సేనలుగూడ మాంట్గుమరి ఘాటికి తాళలేక పలాయనమును చిత్రగించెను.

టూకటికగ వివరింపలేను; వాయవ్య ఆఫ్రికా విజయానంతరము, సిసిలి సంరంభి విజయమూ, ఆటువాల్గానుండి సీపర్‌వరకూ రష్యనుల అఖండవిజయమూ, జర్మనులకు తగు శాస్తిని చేకూర్చుచున్నది. విజయము లన్నిటికి కారణమైన మన సేనల ప్రతాపమును యెరుగనగును. నేను మేలో ప్రెసిడెంటును చూచినపుడు ఇటలీని తుడిచిపెట్టుటకు గాఢముగా సంకల్పించుకొంటిమి. దాని ప్రకారమే 5 లక్షల మిత్రసేన 2,700 నౌకలపై సిసిలీలో 38 రోజులు పోరి 165,000 శత్రుసేనల హతమార్చి విజయమును చేకొన్న విషయము మీకు తెలిసినదే.

జర్మనీపై బాంబులు

ఇన్నిరంగముల మనకిన్ని విజయములకు

(4 వ పేజి చూడుడు)

బెంగాలు క్షామం—లిన్‌లిత్‌గో బాధ్యత

డాక్టరు గంగూలిగారి విమర్శ

లండను, సెప్టెంబరు 21:—

డాక్టరు గంగూలిగారి క్రింది ప్రకటన గావించుచున్నారు.—

ఇండియాలో యిటువంటి గుర్తితి కలగడానికి ఇండియా ప్రభుత్వంవారే బాధ్యులు. వ్యవసాయ విషయాలలో ప్రవీణులనబడుచున్న లిన్‌లిత్‌గో ప్రభువు యిప్పుడు యిండియాలో గవర్నరు జనరలుగా వున్నప్పటికీ యీ ప్రభువు దూరదృష్టితోను దీక్షతోను పరిపాలనే యుండలేదు. ఇప్పుడుకూడా లిన్‌లిత్‌గో ప్రభువు చేయగల కడపటి ప్రయత్నం ఒకటి వుంది. యుద్ధానంతరం ప్రజలకు ఉపయోగపడే నిమిత్తం యిప్పుడు మిత్రమండలివారు నిలవచేస్తూన్న అంతర్జాతీయ ధాన్యాగారాలలో అపరిమితంగా పడివున్న గోధుమలను విమానాలమీద వెంటనే యిండియాకు పంపవలసిందని కోరుతూ లిన్‌లిత్‌గో ప్రభువు చర్చిలుగారికిన్నీ యాజంట్లుగారికిన్నీ అర్జంటుగ తంతివార్త పంపవలెను.

ఇండియాకు వెంటనే అధికమైన సహాయమును చేయవలెనని కోరుతూ లండనులో స్వరాజ్యపక్షాను బాయున్న బ్రిటనులోవున్న భారతీయ సంఘాల ఫెడరేషను వారున్ను మిత్రమండలిలోని అన్నిదేశాల వారున్ను తంతివార్తలను పంపుకున్నారు.

లండనుపత్రికల ధోరణి

'మాంచెస్టర్ గార్డియన్' పత్రికలో యిండియాలో ప్రజలు తిండిలేక మాడిపోతున్నారు.' 'ఈ క్షామం కలకత్తా నగరంలో ప్రతిరోజున్నూ 150 మంది మనుష్యులను తనపొట్టను పెట్టుకొంటూవుంది' 'కలకత్తా నగరంలో వీధులలో బిడ్డలు చనిపోతున్నారు.' యిటువంటి సంక్షోభ సూచకములైన కీర్తికలతో లండనులోని వార్తాపత్రికలు బెంగాలులో కలిగిన క్షామమును గురించిన వార్తలను ప్రకటిస్తున్నాయి.

ఇండియాలోని స్థితిగతులను ఇండియా మంత్రి కార్యాలయంవారు సర్దుబాటుచేయుచున్నారు. త్వరలోనే పార్లమెంటు సభ జరుగనున్నది. ఇండియామంత్రి అమెరికాగారు ఆ సభలో ఇండియాలోని ఆహారపదార్థాల స్థితిని గురించి ఒక ప్రకటన చేస్తారని తెలుస్తున్నది.

(స్వ. వి.)

కీ॥ శే॥ సర్. కింగ్స్‌లీవుడ్

లండన్, సెప్టెంబరు 21:—

బ్రిటిషు ప్రభుత్వ ఆర్థికమంత్రియగు సర్ కింగ్స్‌లీవుడ్ గారు, నేడుదయము, హృదయచలన మాగిపోవుటచే, ఆకస్మికముగ మరణించిరి.

మరణించు సరికి సర్ కింగ్సు లీ గారికి 59 సంవత్సరముల వయస్సు.

కామన్సు సభ నేడు తిరిగి సమావేశమైనపుడు అధ్యక్షుడు ఈ మరణవార్తను ప్రకటించినపుడు సభ్యులు చాల పరితపించిరి. సభవారు, కీర్తిశేషుని కుటుంబమునకు సానుభూతిని తెలియచేసిరి.

భారతదేశ భవిష్యత్తు: వేవెలు, అమెరీల విశ్వాసం

లండనుసభలో ప్రసంగాలు

లండను, సెప్టెంబరు 21:—

నేడు లండనులో తూర్పుయిండియా సంఘంవారు వావెలుప్రభుదంపతుల గౌరవార్థం విందుచేశారు. ఈ విందుకు 500 మంది అతిథులు వచ్చారు.

వావెలుప్రభుదంపతులకు స్వాగతమిస్తూ యిండియామంత్రి అమెరిగారు మొదట సభలో ఈక్రిందివిధంగ మాట్లాడారు.

ఒక ఏనుగ ఒక వంతెనమీదుగా నడచి వెళ్లవలసివచ్చినపుడు ఆ వంతెన మీద తానెక్కితే అది అనుతుందా లేక కూలిపోతుందా అని పరీక్షించును.

ఇండియాలో యిప్పుడు రాజకీయముల సమస్య ఆర్థికములున్ను సంబంధించిన సమస్యలు అపారంగా వున్నాయి. సైన్యములకు సంబంధించిన సమస్యలుకూడా చాలా హెచ్చుగానే వున్నాయి. వావెలు ప్రభువు ఇండియాలో గవర్నరు జనరలు పదవిని స్వీకరించగానే వీటి నన్నిటిని పరిష్కరించవలసిన బాధ్యతను వహించవలసే వుంటుంది. వావెలు ప్రభువు ఇండియా దేశంపట్ల సంపూర్ణమైన సద్భావంతోను, శుద్ధిగలిగినదైన సత్రాతతోను, గర్వగాంభీర్యములతోను యీ సమస్యలను పరిష్కరించడానికి పూనుకుంటాడు. తాను నెరవేర్చవలసినపని ఘనతమైనది. దీనిలో కష్టాలు అపారంగా వున్నాయి అనే విషయమును వావెలు ప్రభువు పూర్తిగా తెలుసుకొనివున్నాడు. అయినప్పటికి యీ పదవిని స్వీకరించడం విషయంలో వేవెలుప్రభువుకు లేశమైనా భయంలేదు. రాజనీతజ్ఞతలోను యుద్ధశౌర్య నిర్వాహణములలోను వావెలు ప్రభువుకు ఆత్యధికమైన నూతుల్బుద్ధిగలదు. గనుక యిండియాలో తాను పరిష్కరించవలసిన అన్నివిధములైన సమస్యలను ఏమాత్రమాలోచించకుండగా పరీక్షచేయడానికి వావెలుప్రభువు సంకల్పించుకొనియున్నాడు. అయినప్పటికిన్నీ వీటిని పరిష్కరించడానికి వావెలు ప్రభువు పూర్వవిధముగా మహాసమర్థుడుగా వుండుటవలననే యీ యుద్ధంలో అంతిమ విజయం వుండదనే నమ్మకం కలదు. వావెలు ప్రభువు ఇండియాలో తాను పరిష్కరించవలసిన సమస్యలను ఏమాత్రమాలోచించకుండా పరీక్షచేయడానికి పూనుకొంటాడు. తాను నెరవేర్చవలసినపని ఘనతమైనది. దీనిలో కష్టాలు అపారంగా వున్నాయి అనే విషయమును వావెలు ప్రభువు పూర్తిగా తెలుసుకొనివున్నాడు. అయినప్పటికి యీ పదవిని స్వీకరించడం విషయంలో వేవెలుప్రభువుకు లేశమైనా భయంలేదు. రాజనీతజ్ఞతలోను యుద్ధశౌర్య నిర్వాహణములలోను వావెలు ప్రభువుకు ఆత్యధికమైన నూతుల్బుద్ధిగలదు. గనుక యిండియాలో తాను పరిష్కరించవలసిన అన్నివిధములైన సమస్యలను ఏమాత్రమాలోచించకుండా పరీక్షచేయడానికి వావెలుప్రభువు

(8-వ పేజి చూడుడు)

మాస్కోలో మూడు రాజ్యాల సమావేశం

లండను, సెప్టెంబరు 21:—

రాయిటరు రాజకీయవిలేఖరి ఇటుల తెలుపుచున్నాడు:- అమెరికా, బ్రిటను, రష్యా ప్రభుత్వముల సమావేశము మాస్కోలో జరుగునని ఇపుడు రూఢిగ తెలియుచున్నది. ఏ తేదీన జరుగునో మాత్రము తెలుపుటకు వీలులేదు. కాని కొలదిదినములలోనే జరుగును.

సాలెర్నోవద్ద జర్మను తిరోగమనము

ఆల్జీర్సు, సెప్టెంబరు 20:—

సాలెర్నోవద్ద జర్మనుసేన దక్షిణరంగమునుండి యీశాన్యముగా వలాయనమవుచున్నది. కారణమేమనగా దక్షిణమునుండి బ్రిటిషు అష్టమసైన్యం సాలెర్నోకు చేరుచున్నది. అమెరికను పంచమసైన్యము అదివరకే ఆక్కడ తీవ్రముగా పోరాడుచున్నది. ఈ రెండు మిత్రసేనలకు మధ్యనలిగి హతమై పోకుండా జర్మనుసైన్యము దక్షిణమునుండి ఉత్తరముగా పారిపోవుచున్నది.

అమెరికను పంచమసైన్యం ఎబోలిపట్టణమును పట్టుకొనెను. ఇంకను ముందుకు సాగిపోవుటకై తీవ్రముగా పోరాడుచున్నది. బ్రిటిషు అష్టమసైన్యంకూడా త్వరలోనే యుద్ధరంగంలో ప్రాధాన్యము వహింపగలదు.

సాలెర్నోకు 55 మైళ్లు దూరంగానున్న పాలెంజాకు పడమరగానున్న రస్తామీదుగా శత్రుసేనల తాలూకు 50 మోటారు లారీలు మిత్రవిమానాలు ధ్వంసంచేసెను. ఇటలీలో మిత్రమండలి విమానబలము చాలా తీవ్రంగా ఉన్నదని పట్టుకోబడిన జర్మనుఖయిదీలు చెప్పుచున్నారు. అమెరికను పంచమసైన్యం కాప్వాసోవద్ద కొంత ప్రదేశమును ఆక్రమించెను. మాంటే అరుప్రదేశమునకున్ను కాప్వికో అనుప్రదేశమునకున్ను మధ్య కి పైన్న దూరము కలదు.

మిత్రసేనల జనసమ్మర్దం

అమెరికను పంచమసైన్యంలో 20 వేల మంది జనం నష్టపడెనని జర్మనురేడియోలో చెప్పబడెను. సాలెర్నోరంగములో మిత్రమండలికి ఎంత జనహాని కలిగెనో సరిగా లెక్కలు తెలియలేదు. కాని, మొత్తమువిూద జనసమ్మర్దం ఎక్కువగానే యున్నదని చెప్పవచ్చును. దక్షిణ ఇటలీలో మిత్రవిమానబలము చాలా ప్రబలముగానున్నది ఇటలీయందు విమానాలు అధికము మధ్యధరాసముద్రంలోని మిత్రమండలి విమానాశ్రయములకు చేరెను.

పోలెంజాపద్ద శత్రువులతాలూకు పెట్రోలు లెచ్చుచున్న మోటారు శకటశ్రేణిపై మిత్రవిమానాలు తీవ్రంగా బాంబులను వేయుటవల్ల చాలా మోటారులారీలు నాశనమైనవి. సాలెర్నోపద్దకూడా మిత్రవిమానాలు తీవ్రంగా బాంబులను వేయుటవల్ల అచట శత్రుసేనలు కేంద్రీకరించకుండా భేదింపబడెను.

మిత్రవిమానాలు ఏనిన్నీ నష్టముకాలేదు. రోమునగరమునకు నేపిల్సునగరమునకు మధ్యనున్న రస్తామీద సెప్టెంబరు 19 తేదీ రాత్రి మిత్రవిమానాలు బాంబులు వేసెను.

టూరీ, అనూఅంజియాటూ, కాసినోను నోవో, ఫాట్రిమ్యూ, అను రైలుజంక్షనుల మీదకూడా మిత్రవిమానాలు బాంబులు వేసెను.

అవెల్లినో, కాలాబ్రిజో అనురస్తాల కూడలిప్రదేశాలమీదకూడా బాంబులు వేయబడెను.

నేపిల్సులో జర్మను నిర్యాణముల విధ్వంసము

నేపిల్సునగరంలో జర్మనులు చాలా భవనములను ధ్వంసం చేయుచున్నారు. నగరమంతటను భూగలు పైకి లేచుచున్నవి. నేపిల్సు నగరంలో అంటువ్యాధులు విపరీతంగా వ్యాపించుచున్నవి. అటువంటి పట్టణమును జర్మనులు ధ్వంసం చేయుచున్నారు. జర్మను యుద్ధ సాధనములను చెడగొట్టినవారికి తీవ్రదండనలు విధింపబడునని అనుటకి జర్మను అధికారులు ప్రజలను బెదరించు నున్నారు.

వెనిసుమీద విమానదాడి

నిన్నటిదినము మిత్రవిమానాలు వెనిసు నగరంమీద బాంబులను వేసెను. మిత్ర విమానాలు కన్పించుటలేదు.

సిసిలీ, సార్డినియాలు—ఈడెను ప్రకటన

లండను, సెప్టెంబరు 21:—

బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెన్, కామన్సు సభలో మేము ప్రశ్నలకు సమాధానమొసగుచు, సిసిలీ, సార్డినియా దీవులను సంగ్రామానంతరము గూడ తన క్రిందనే యుంచుకొను నుద్దేశము బ్రిటనుకు లేదని ప్రకటించిరి.

జర్మనికి తగినంత సైనికబలం లేదు

రష్యాలో ఉపసంహరణకు కారణం

స్టాకుహోం, సెప్టెంబరు 21:—

జర్మను సైనికశాఖాధికారి నేనుపత్రికావిలేఖరులతో మాటలాడుచు "తగినంత సైనికబలము లేకపోవుటవలనను, ఇటలీలో గూడ యుద్ధదర్శలకు గడంగవలసివచ్చుటవలనను జర్మనులు రష్యారంగమున వెనుకకు ఉపసంహరించుకొనవలసి వచ్చుచున్నదని" అంగీకరించెను.

SITUATIONS VACANT
WANTED FOR ROYAL INDIAN NAVY
INTELLIGENT MEN PASSED Matriculation or equivalent, for employment as writers (clerks). Age 17½ to 30. Must be physically fit for service anywhere. Pay Rs. 60/- p. m. to start with. Good prospects of promotion and increased pay. Plus Free Accommodation, Rations, Clothing, Medical Attendance. Liberal leave concessions. Also, additional allowances when serving Ex-India. Apply now personally or by letter to the nearest Technical Recruiting Office—There is one near your home."

WANTED

WANTED 350 CANDIDATES FOR Training of Railway services as Guards Station Masters, Signallers, Ticket-Collectors etc. Free quarter. Railway fare paid. Scholar ship Rs. 120/-. Apply with -/1/6 to Director, All-India Railway Commercial & Telegraph School, Daryaganj, Delhi.

నోటీసు

శ్రీ రేణుకా ఫిలిమ్సు లిమిటెడ్, త్యాగరాయనగరు.

ఫిలిం ఎడిటరుగానున్న, టి. ఎ. ఎస్. మోనిగారిని, 1943 ఆగస్టు 27 వ తేదీ లగాయతు మా సర్వీసునుండి తొలగించడమైనదని యిందుమూలమున తెలియపరచడమైనది.

త్యాగరాయనగర్ 21—9—1943 } శ్రీ రేణుకా ఫిలింసు లిమిటెడ్.

టెండరు నోటీసు

మద్రాసు కార్పొరేషను

బ్రాయిలర్లకు కట్టెలుగా వుపయోగించుటకు, 800 టన్నులు సరుకుదు లేక, తుమ్మచెట్లు 8 అంగుళాల జయామీటరు 2 అడుగులపొడవు మించకుండా వున్నవి సరఫరాచేయుటకు 30-9-43 తేదీన మధ్యాహ్నం 2 గం॥ 3 ల వరకు మద్రాసు కార్పొరేషను కమీషనరుగారిచే టెండర్లు తీసుకొనబడును.

కార్పొరేషను ఖజానాలో రు. 100 లు టెండరు డిపాజిట్టుగా చెల్లించి సదరు రశీదును ప్రతి టెండరుతోను జతపర్చవలెను.

ఇతర వివరాలు, మద్రాసు కార్పొరేషను, మెకానికల్ యింజనీరుగారివల్ల తెలిసికొనవచ్చును.

రిప్రజెంటేటివ్సు, 20—9—43. } ఓ. పుల్లారెడ్డి, కమీషనరు.

వేలం నోటీసులు

విజయనగరం యెస్టేటు యిలాకా చిన మేరంగి జాబితాలోచేరిన బాసంగి, రాజయ్యపేట, వంకమ్మపేట గ్రామములలో సుమారు యి॥ 200 ములు విస్తీర్ణము గల ఎస్టేటు జిరాయితీ బంజరుభూములలోని సాసుపాక్కు నజరానాకు 11-10-43 తేదీని మధ్యాహ్నం గం. 3 లకు పార్వతీపురం డాకుబంగాళాదగ్గర వేలం వేయబడును. భూములవివరములపైగాని, యితర వివరములనుగాని తెలియగోరువారు పార్వతీపురంలో యున్న ఎస్టేటు అమీనాగారివద్ద తెలుసుకోవలెను.

(సం.) కె. ఎన్. అనంతరామన్, ఐ. సి. యస్., ఎస్టేటు కలెక్టరు.

విజయనగరం ఎస్టేటు యిలాకా విజయనగరం ఎ॥ జి॥ జాబితాల తాలూకా దినుసు వివరించిన పెట్ట బంజర్లు సాసుపాక్కు నజరానాకు కోటలో తే 26-9-43 దీని బహిరంగముగా యేలం వేయబడును.

1. శామవరం
సర్వే నెం. 1,181A,40,69. యి॥ 91-58
2. పైతల చోజవరం
సర్వే నెం. 8/A,C,D,9,10 యి॥ 129-98
3. చోడిమ్మ అగ్రహారం
సర్వే నెం. 8,10/A,17/D. యి॥ 19-97
4. జెల్లివల్స
సర్వే నెం. 29/B రు యి॥ 52-91
5. రాజోలు
సర్వే నెం. 1 రు యి॥ 40-00

334-36

కలెక్టరు వలయమువారు జాబితాఆఫీసులలోగాని పొలాలు తెలియ ఆఫీసులలోగాని తెలుసుకొనవచ్చును.

(సం.) కె. ఎన్. అనంతరామన్, ఐ. సి. యస్. ఎస్టేటు కలెక్టరు.

గంటలపంచాంగం

స్వభాను సం॥ భాద్రపద బ॥ దశమి 1943 సం॥ సెప్టెంబరు 23 గురువారం

సూ॥ ద పూర్తి పున రా 1-14 వర్జ్యం ఉ 12-6 ల 1-51 కు

బు॥ దశమి సెప్టెంబరు 24 శుక్రవారం

బు॥ ద ఉ 7-19 పుష్య రా 3-43 వర్జ్యం ఉ 10-4 ల 11-50 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ భాద్రపద బ॥ నవమి బుధవారము

చర్చిల్ సమీక్ష

బ్రిటిషు ప్రధానామాత్యులు విన్‌స్టన్ చర్చిలుగారు నిన్న కామన్సు సభలో వివిధరంగముల సమర పరిస్థితిని విపులంగా చర్చించారు. ఇటలీ దండయాత్ర అనంతరమున్నూ, క్వెబెకు సమావేశానికి పిమ్మటనూ చర్చిలుగారు పార్లమెంటుసభలో మాట్లాడటానికి ఇదే ప్రప్రథమం అవటంచేత ఈ ప్రసంగం చాలా ముఖ్యమైందని భావించవచ్చు. రమారమి యేడాదికిందట ఆఫ్రికాలో అక్షసైన్యాలు తిరోగమనం ప్రారంభించింది మొదలు నేటివరకూ ఆఫ్రికాలోనూ, మధ్యధరాలోనూ, సిసిలీ, ఇటలీరంగాల్లో అంతటనూ మిత్రరాజ్యాల పురోగమనం అవిచ్ఛిన్నంగా కొనసాగుతూ వచ్చింది. దీనితోబాటు జర్మనీపైనా జర్మను లాక్రమించిన పరిసర దేశాలపైనా మిత్రరాజ్యాలు విధివిరామం లేకుండా సాగిస్తున్న విమానదాడుల వల్లకూడా జర్మనుల సమరపాటవం చాలావరకు శిథిలం కాజొచ్చింది. ఇంతవరకు శత్రువుల కభేద్యంగా నెగడబడుతూ వచ్చిన జర్మనువైమానిక శక్తి క్షీణించి, ఆంగ్ల అమెరికా రాజ్యాల విమానబలం జర్మనీకంటె నాలుగురెట్లు అధికంగా అభివృద్ధి చెందింది. శత్రుసైనిక లక్ష్యాలనూ, ప్రధాన పారిశ్రామిక కేంద్రాలనూ, తెరుపులేకుండ ఇదే ధోరణిలో ధ్వంసంచేయగలిగినట్టయితే, కేవలం విమానదాడులవల్లనే 1944 సంవత్సరం ముగిసేలోపల తలవని తలంపుగా అమోఘమైన ఫలితాలు కలగవచ్చునని చర్చిలుగారన్న మాటలలో అతిశయోక్తి లేదు. ఇంతకంటె కూడా మిత్రరాజ్య ప్రజలకు సంతృప్తి కలుగజేసే మరొక్క విషయాన్ని బ్రిటిషు ప్రధాని బయటపెట్టాడు. మేనెల రెండవవారం మొదలుకొని ఈనెల 18 తేదివరకు, గత నాలుగు మాసాల్లో, ఉత్తర అట్లాంటికులో మిత్రుల వర్తకనావ లొక్కటికూడా శత్రుజలాంతర్గాముల వాతబడలేదు. దీనికి తోడు బ్రిటను, అమెరికాల నౌకానిర్మాణశక్తి వెనుకటి కంటె ఎన్నోరెట్లు అతిశయించింది.

రష్యారంగంలో జర్మనుల వ్యూహమేమో నిర్ధారణగా చెప్పటానికి ఇంకా వీలులేనప్పటికీ, సోవియటు సేనల పురోగమనం నల్లేరుపయి బండివలె అనాయాసంగా సాగుతూ వుంది. జర్మనుల కింతవరకు కీలకంగా వుంటూ వచ్చిన ప్రధాన నగరాలు ఒక్కొకటే రష్యనుల స్వాధీనమౌతూ వున్నవి. రష్యనులు కీవుపట్టణాన్ని వశపరుచుకొని, క్రైమియానుండి కూడా జర్మనులను తరిమివేయగలిగినట్టయితే, అచిరకాలంలోనే జర్మనులు రష్యా పాలిమేరలను పూర్తిగ వదలి వెళ్లక తప్పదు. పసిఫిక్ రంగంలో జపానుకు ఈమధ్య సంభవించిన పరాజయాలు ఈ ప్రాంతంలోకూడా మిత్రసేనల బలాధిక్యాన్నే రుజువు చేస్తున్నవి. ఇటాలీ శరణాగతి ఫలితంగా ఇటలీ నౌకాదళం విశేష భాగం మిత్రరాజ్యాల వశమవటంచేత, మధ్యధరాలో మిత్రనౌక లిష్టపడు నిశ్చింతగా స్వేచ్ఛావిహారం చేయటానికి వీలైంది. మిత్రనౌకలు ఆఫ్రికా నుంచి 9000 మైళ్లు ప్రయాణించవలసిన అవసరం తప్పిపోయి మధ్యధరాగుండా, రష్యాకూ, మూర్మన్‌రంగానికీ సరఫరాలను సులభంగా చేరవేయటానికి సాధ్యపడుతున్నది. ఇంతవరకు మధ్యధరా సంరక్షణలో నిమగ్నమై వుండిన మిత్రనౌకాదళం జపానుపై దండయాత్రకు వినియోగపడటానికి వీలేర్పడ్డది. ఇన్ని విధాల ప్రాక్పశ్చిమరంగాల్లో అంతటా మిత్రరాజ్యాలకు పరిస్థితు లిష్టపడు అనుకూలంగా పరిణమించిన సంగతిని ఎవ్వరూ కాదనలేరు. ఐనప్పటికీ విజయం పండిన వండువలె రాలి వొడిలో పడగలదని చర్చిలుభావ మాత్రం అల్పటం లేదు. ఘోరమైన సంగ్రామాన్ని బ్రిటను, అమెరికా దేశాలు ఇకమీదటనే ఎదుర్కోవలసివుంటుందని చర్చిలు మంత్రి జాగరూకతతో మిత్రరాజ్య ప్రజలను హెచ్చరిస్తున్నాడు ఇటలీ దండయాత్రను ఐరోపాలో రెండవ రంగంగా తాను పరిగణించడంలేదనీ, సమరగతి ననుసరించి సకాలంలో రెండవరంగ ఉపక్రమణం జరుగుతుందనీ, అదే ఎప్పుడైనదీ ముందు చెప్పలేనిదనీ చర్చిలు విశదపరిచాడు. పశ్చిమ రంగ వుపక్రమణం ఆలసించరాదనే వ్యక్తులు దీర్ఘకాలంగా వాదిస్తున్నప్పటికీ, ఇటలీలో జర్మన్ ప్రతిరోధం ఎంతకాలం, ఏ విధంగా కొనసాగుతుందో తెలుసుకోందిటను అమెరికాలు ద్వితీయ రంగాన్ని ప్రారంభిస్తాయని భావించడానికి వీలులేదు.

రష్యాతో సంప్రదించకుండా బ్రిటనుఅమెరికాలు రణవ్యూహాన్ని రచించడం లేదని మాత్రం బ్రిటిషు ప్రధాని సోదాహరణంగా ప్రకటించాడు. మధ్యధరా సమస్యలను పరిష్కరించడంలో రష్యనుల సలహాలను కూడా పాటిస్తామనీ, ఈ సంవత్సరాంతంలోపల జర్మానున్నూ, రూజ్వెల్టున్నూ స్టాలినుతో కలిసి సంప్రదించుతామనీ, చర్చిలుగారు పార్లమెంటు సభ్యులకు నచ్చజెప్పారు. ఈ ప్రకటనవ్యనులను ఎంతవరకు సంతృప్తి పరచగలదో ముందు చూడవచ్చు.

సైనిక దృష్టితో పరికించినట్టయితే చర్చిలు మంత్రియొక్క వ్యూహం అతినిపుణంగా కనిపించి తీరుతుంది. కాని, యుద్ధంలో విజయానికి గాని, యుద్ధానంతర శాంతి సంస్థాపనకుగాని రణవ్యూహం ఎంత అవసరమో, రాజకీయ సమస్యాపరిష్కారం కూడా అంత అవసరమే. చర్చిల్‌వంటి ప్రతిభాశాలికి ఈ విషయం తెలియందికాదు ఐనప్పటికీ జపానుపై సమర సంరంభాన్ని గురించి ముచ్చటిస్తూ అడ్మిరల్ హాంటుబాటను గారి నాయకత్వాన్ని ప్రశంసించారేగాని ఆసియాఖండ ప్రజల్లో జరుగుతున్న అద్భుత మనః పరివర్తనాన్ని చర్చిలుగారు గుర్తించలేదనరాదు గాని, గుర్తించినట్టు మాట్లాడలేదు.

కార్సికాదీవిలో స్వతంత్ర ఫ్రెంచి అధికారం

లండను, సెప్టెంబరు 21:— కార్సికాదీవిలో స్వతంత్ర ఫ్రెంచిసేనలు దిగెను. కార్సికాదీవిలోని పశ్చిమ భాగమంతయును స్వతంత్ర ఫ్రెంచి ప్రభుత్వమువారి ఆధీనమందే ఇప్పుడు ఉన్నది.

లోటుజిల్లాలకు 1½ లక్షల టన్నుల ధాన్యం

ధాన్యరూపమునకిస్తు శిసూలు అవసర ముండదు

అడ్వైజరు రామమూర్తిగారి సూచనలు

మదరాసు, సెప్టెంబరు 22:— శ్రీ శాంతి రామమూర్తిగారు, మదరాసు గవర్నరుగారి అడ్వైజరు దక్షిణ జిల్లాల సంచారం ముగించివచ్చిన పిదప, నేడుపత్రికాప్రతినిధులతో ముచ్చటించుచు కావేరి డెల్టాయందు కరువాయి, స్వర్ణవాయి పంటలు సరసమగు ధరలకు రయితులద్వారా ప్రభుత్వంవారు 1½ లక్షల టన్నుల కొనలకు ఏర్పాటు చేసియున్నారనియు, అది పంట లోటయిన జిల్లాలకు పంపబడుననియు తెలిపిరి.

ఇటీవల కొన్నిజిల్లాలకు దిగుమతిలోటాంశ గుర్తించబడినవి. అవి ముందుగా పూర్తిచేయబడును. దత్తమండలాలకు యీ సాలాంతమువరకు సరిపోవు ధాన్యం పంపబడునని చెప్పిరి.

ప్రభుత్వమువారి శిస్తు ధాన్యరూపమున వసూలుచేయుట గూర్చి భూస్వాములతోను చర్చించిరనియు, శిస్తుకి బదులు ధాన్యం యిచ్చుట నిర్బంధంగా కాకుండ ఎచ్ఛికంగా నుండినచో పలువురిష్ట పడిరనియు వారు తెలిపిరి. ధాన్యం విరివిగాలోటు జిల్లాలకు పంపుటకు లభించుచున్నపుడు శిస్తుకు బదులు ధాన్యం వసూలు చేయవలసిన అవసరం వుండదనియు, పైగా ఆసేకరకాలు ధాన్యం వసూలయి కలిసిపోవడంవలన కొన్ని చిక్కులుండుననియు, అందుచే ఆ విషయం యిప్పు డెట్టి నిర్ణయం చేయలేదనియు, పూర్తిగ విచారింపబడుచున్నదనియు చెప్పిరి.

మదరాసు నగరంలో యిప్పుడు రెండు నెలలకు సరిపోవు పచ్చిబియ్యం నిలవకున్నవి అవి ఖర్చయినానక, బేరకరకు బియ్యం నెల్లూరు ప్రాంతములనుండి దిగుమతి చేయుంతురు. అంతవరకు రేషను షాపులలో రకాలభేదం వుండును. ఇపుడు ఇనస్పెక్టరులకొనుగోలు జరిగేచోట రకాలను పరీక్షించి పంపుచున్నారు. కనుక యికముందు నష్టపరకు రాదనికి.

దక్షిణాదిని ఎక్కువభాగం మంచి విత్తనాల సప్లయి జరిగి పంటలు అభివృద్ధి చెందనవి అచట అన్నిజిల్లాలలో మంచివిత్తనాల (ఇంప్రువుడు సీడ్సు) పంపకం త్వరలో జరుగగలదనిరి. కావేరి డెల్టాలో పంటలు యీసేటు బాగున్నవనిరి.

పట్టుకోట తాలూకాలో కావేరి మోటూరు ప్రాజెక్టు క్రిందకువచ్చి యింకనీ పాసుకొనటువంటి 40,000 ఎకరాలభూమి వచ్చేయేడు జూను మాసంలోగా పాసు అయి మేర్పాటులు చేయుచున్నామనిరి.

ఎరువుల సప్లయి

చిన్న రాష్ట్రములో ఏటా 86000 ఎమోనియం సల్ఫేటు ఎరువు వాడుకకయ్యేది. కాని అది నిలవిపోయి నందు ఎరువుకు చాలక యిబ్బందిగా నున్నది ఇండియా ప్రభుత్వంవారు విదేశాలతో గనరువు కొవులు యేర్పాటుల వలన వచ్చిన రసాయనపు ఎరువులలో మదరాసునకు 4 నుండి 5 వేల టన్నులవరకు యివ్వనున్నారు. గానుగపిండి ఎరువులు ఎక్కువగా నుండు జిల్లాలలో కొని తక్కువ జిల్లాలకు పంపుటకు వ్యవసాయశాఖ డైరెక్టరుకి ప్రభుత్వంవారు రూ 10 లక్షలు మంజూరు చేసిరి. దీని పప్లయికి ప్రత్యేక ప్రాంతీయ ఏర్పాటులు చేయనున్నారు. ఈ పంపకంలో అయ్యేఖర్చులు కేంద్రప్రభుత్వంవారును రాష్ట్ర ప్రభుత్వంవారును పంచుకొని రయితులకు చవుకగా లభించే ఏర్పాటులు చేయుచున్నారు.

మధ్యరాష్ట్రములనుండి ప్రతినిధులు తెప్పించుటకు ప్రభుత్వంవారు ఏర్పాటు చేయుచున్నారు.

పనిముట్లకు ఇనుము

వ్యవసాయదారులకు పనిముట్లు చేసుకొనుటకు 80,000 టన్నుల ఉక్కు ఇనుము ఇండియా ప్రభుత్వంవారిని యీ రాష్ట్ర ప్రభుత్వంవారుకోరిరి. ఇది వ్యవసాయశాఖ పోలందు సహకార సంస్థల ద్వారానూ, కొందరు లైసెన్సుపొందిన చిల్లరకొణదారుల ద్వారానూ గ్రామస్థులకు విక్రయించబడును. వారు అదికొని గ్రామంలో కమ్మరులచే కావలసిన వస్తువులు చేయించుకోవచ్చు. కంట్రోలు ధరలకే విక్రయించబడును.

వివాహాలకు రేషనింగు

వివాహాలకు ఉత్సవాలకు బియ్యం చేపలు మొదలగునవి హెచ్చించబడినదని యిటీవల ప్రకటింపబడినవార్త పొరబాటనియు, ఒక వివాహానికి 30 మందికి రెండుభోజనాలకు తగినట్లు 60 యూనిట్లు యివ్వాలనియే నిశ్చయింపబడెననియు ఉపనయనానికి గూడ 6 నుండి 12 యూనిట్లు అనగా యితర ఉత్సవాలకు శ్రాద్ధాలకు అతిథులకు ఒక్క భోజనం చొప్పునే నిర్ణయించబడెననియు అడ్వైజరు తెలిపెను.

భారత భవిష్యత్తు

(1 వ పేజి తరువాయి)

వశేషనే నేను భావిస్తున్న కడపటి దశలలో యీ యుద్ధనాకను నిరపాయకరంగా నడిపించవలసిన గొప్ప బాధ్యతను నా వంటి ప్రభువొక్కడే వహించుట తటస్థించినది.

భారతీయుల బాధ్యత

భారతదేశ భావిశ్రేయస్సు సంబంధమైన బాధ్యతనంతను భారతీయులే వహించవలెనని బ్రిటను దేశీయులందరున్నూ కూడా కోరుతున్నారు. ఇండియాలో యీ ప్రయత్నం ప్రారంభమైన యడల ఇండియాలో ఇప్పుడు నివసిస్తున్నవారి కందరికిన్నీ కలిగే సౌఖ్యము మరి దేనివల్లను కూడా కలుగదు. అనియా ఖండమందంతటను మాత్రమె కాకుండా ప్రపంచంలో అన్ని ఖండాలలోను కూడా దీనివల్ల శాంతి యేర్పడుతుంది అన్ని ఖండాలలోను ప్రజల కందరికిన్నీ క్షేమలాభాలు కూడా చాలా అధికమవుతాయి. భారతీయులు యిప్పుడుకూడా తమ దేశానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించుకొన జాలకపోయిన యడలను వారి పౌర్బల్యమును విరోధభావమును వదలజాలకపోయిన యడలను ఇతరుల పౌర్బల్యమును రుగ్మతను భారతీయులు లొంగిపోయినయడలను భారతదేశ భావిశ్రేయస్సునున్ను ప్రపంచభవిత వ్యవస్థనున్ను కూడా మిక్కిలి గొప్ప అనర్థకము తప్పకుండా కలిగితీయుతుంది. ఇట్టి దుర్విభావి ఫలితముల మధ్య యిప్పుడు చిక్కుకొనియున్న భారతదేశమునకు తన వివేకమును సమతను ధైర్యమును బలమును ఔదార్యముతో కూడిన దృఢత్వము వల్లను బ్రిటను జేరియంలో పక్కదేశపక్కండు సహాయం చేయగలిగిన యడల యీ విషయంలో బ్రిటన దేశీయుల కందరికిన్నీ కూడా గర్వమున్ను సంతృప్తియున్ను చాలా అధికమవుతాయనటానికి కేవలం సంశయంలేదు.

వావెలు ప్రభువు ప్రత్యుత్తరం

ఇండియాలో గవర్నరు జనరలుగా తాను చేయవలసియున్న పనినిగురించి యిందుగుర్చి వావెలు ప్రభువు యీలాగు చెప్పాడు. ఇండియాలో వాళ్లు ముందుకులుగి నల కష్టములను ఇబ్బందులను యితరు లందరంటే చాలా హెచ్చుగానే నేను తెలుసుకొనగలిగి యున్నాను. సంతృప్తికరము లైన ఒకటి రెండు విషయాలనుకూడా నేను సరిగా తెలుసుకొనగలిగి యున్నాను (1) సంపూర్ణ స్వాతంత్ర్యమును బడయుటలో యిండియాకు సహాయము చేయవలెనన్న సద్భావము బ్రిటను దేశములో అన్ని వర్గములకున్ను కూడా యిప్పుడు కలిగింది (2) భారతీయులు సరియైనదారి నిప్పుడు కనుగొనగలిగినయడల దేదీప్యమానమైన గొప్ప అవకాశం యిప్పుడు వారియెదుట సిద్ధంగావుంది. ఇట్టి ఉత్తమమార్గమును వారు కనుగొనగలుగుతారనే నేను ఆశిస్తున్నాను ఈ మార్గంలో వారికి సహాయం చేసేవిషయంలో నేనేనైనా చేయగలిగినయడల అలాగు చేయగలుగుటవల్ల నాకు అపరిమితమైన సంతృప్తియున్ను గర్వమున్ను కూడా కలగడం తప్పదు మే.

ఈ విందు సభలో ఫీల్డుమార్షలు ఆచిన్‌లెకు నేనవారే అయిదుసరున్నారు. వెనుక నాకు ఉపాధ్యాయుడుగా నుండిన జనరలు సర్ జార్జి బాటరీగారు కూడా యీ సభలోవున్నారు యుద్ధకళకు సంబంధించిన అనేక ముఖ్య విషయములను వీరివల్లనే నేను తెలుసుకోగలిగాను. ధైర్యముతోను ఉత్సాహముతోను నిరంతరమున్ను పనిచేయవలెనన్న ప్రధాన విషయమును నాకు నచ్చజెప్పుచుకు నేను వీరికి మిక్కిలి కృతజ్ఞుడనుగా వున్నాను.

రామమూర్తిగారు వచ్చేనెల ప్రారంభం ఉత్తర జిల్లాలలో సంచారంచేసి ఈ భూస్వాములను వ్యాపారస్తులను ప్రజాప్రతినిధులను చూచి సంప్రదించెదరు.

రాష్ట్రీయ పుడుకాన్సిలు సమావేశం

చెన్నరాష్ట్రీయ పుడుకాన్సిలు సమావేశము నేడు అడ్వైజరు రామమూర్తిగారి అధ్యక్షతను సమావేశమయినది. జిల్లాల ప్రతినిధులు ఆహార ధాన్యముల స్థితిని గూర్చి చర్చించిరి. జిల్లాలలో కూడ పుడుకాన్సిల్సు నియమించాలని ఉత్తరువులు పంపబడెను తిరిగి యీ కాన్సిలు వచ్చే నెల 20 వ తేదీ జరుగును.

పశువుల కరువు

రాష్ట్రీయ పశువుల అభివృద్ధి సలహా సంఘము నిన్నను ప్రభుత్వ కార్యాలయమందు అడ్వైజరు రామమూర్తిగారి అధ్యక్షతను సమావేశ మయినదు, పశువుధర పెరిగి పశువులు దొరకకుండా ఉండటమునుగూర్చి చర్చింపబడెను. పంటలఅభివృద్ధి విధానాన్ని అనుసరించియు ఎద్దుబండ్లరవాణా ఎక్కువగనుటవలనను ఎద్దులు చాలకున్నవనియు, మితిటకేగాని పిలుపు ప్రజలకుగాని మాంసం కొరకు పశువుల విక్రయం కంట్రోలులో నుండనియు, యీ కంట్రోలు అవసరమయితే యింకను గట్టిపరుచుటకు నిశ్చయించిరనియు తెలియుచున్నది.

వాయిదాలో గా విక్రయంకాని వస్త్రం

వర్తకులకు కొత్త సదుపాయం

బొంబాయి, సెప్టెంబరు 21:— టెక్స్‌టైలు ఆర్డరు 14 వ నిబంధన క్రింద, బట్టల సరకు విడుదల ఏర్పాటులు సరించి, టెక్స్‌టైలు కమిషనరుగారు నేడొక ప్రకటన గావించిరి. పైనిబంధన క్రింద నిర్ణయింపబడిన వాయిదాలలోగా యే వర్తకుడైన అనుమతి సరకును విడుదల చేసుకొనజాలకపోయినయెడల అతడు గడువును పొడిగించవలెననిగోరుచు రాష్ట్రీయోద్యోగిద్వారా టెక్స్‌టైలు కమిషనరుకు దరఖాస్తు చేయవలెను. అతడా దరఖాస్తుతో బాటు ప్రతిసెల సరకునిబట్టి విక్రయముల లెక్కలను దాఖలు చేయుచుండునియు, అధికారుల నిర్ణయించిన ధరకు విక్రయించెదమనియు హామీపత్రములు వ్రాసిఇవ్వవలెను. విప్పబడిన పెట్టెలతాలూకు సరుకుకే ఈ సౌకర్యము వర్తించునుగాని పెట్టెరూపంగావున్న సరుకుకు వర్తింపవు.

వార్తాపత్రికలు ప్రత్యేకసంచికల ప్రచురణకు అనుమతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:— ప్రభుత్వమువారి రిజిస్టరుకు ప్రకటించిన పత్రికా ప్రచురణ కంట్రోలు నిబంధనలందు, ఒకే ప్రదేశమున ఒకే వార్తాపత్రిక, ఒక పారికంటె ఎక్కువ సార్లు ప్రకటించుటకు వీలులేకుండ కొన్ని విధి నిషేధము లేర్పరుపబడెను. దానివలన ముఖ్యమగు వార్తలు వచ్చినపుడు ప్రత్యేకముగ పత్రికను ప్రచురించుటకు వీలులేక ప్రజలకి వార్తల నందచేయుట కాలస్యమగుచున్నది అందుచే, చాల ముఖ్యమగు వార్తలు వచ్చినపుడు ప్రత్యేకసంచికలను ప్రచురించుటకు అనుమతినొసగుచు కేంద్రప్రభుత్వమువారిపుడొక ప్రకటన గావించిరి.

కాని ఇట్టి సంచికను ప్రచురించుటకు రాష్ట్రీయ ప్రభుత్వాధికారులనుండి ప్రత్యేకముగ అనుమతి నందవలెను. ఇట్టి సంచికలు రెండుపేజీలకంటె ఎక్కువ యుండరాదు

కలకత్తాలో క్షుద్బాధితులు

కలకత్తా, సెప్టెంబరు 21:— నిన్నను హిందువులు 76 శవములను ముస్లిములు 36 శవములను తమతమ శ్మశానాలకు తీసికొనిపోయి వీటికి అంత్యక్రియలను జరిపారు.

భారత విమానదళ ప్రశంస

నేను ఇండియాకు బయలుదేరుటకు స్వల్పకాలము ముందుగా భారత విమానదళమువద్ద పదవ వర్ధంతి నిమిత్తము వక విందు జరిగింది. ఆ విందుకు నేను కూడా వెళ్లాను భారత విమానదళమునకు శిశువు అనాధారమైన ఆరోగ్యమును కలిగియుండి అత్యల్పకాలంలోనే ప్రభర్ధమాన మవుతున్నది, అన్న విషయమును ఆ విందులోనే నేను తెలుసుకోగలిగాను. భారతసైనికదళమునకు నేనా నాలా ఋణపడివున్నా నన్న విషయమును నేనెన్నటికిన్నీ మరువజాలను. ముఖ్యంగా వాల్లన భారత డివిజనుకు నేను చాల ఋణపడియున్నాను. ఆ డివిజనుకు చెందినవారి కూడా నేడు యీ సభకువచ్చి వున్నారు.

1940-41 సంవత్సరంలో సీతాకాలంలో సూర్యు మధ్యభాగంలో మన విమానదళం మిక్కిలి స్వల్పమైనదిగానే వుండేది. ఈ దళమునకు జగద్విఖ్యాతిని బడసిన శాలువగ శిరిజనే వన్నెముక. భారతదేశమునుండి సంపబడిన యోధుల సహాయమున్ను ఆ దేశంనుంచి పంపబడిన సామగ్రులున్ను మనకి లభించుటవల్లనే మనము తూర్పు మధ్యరంగము నిలుపుకోగలిగాము. గనక నీరి ఋణమును మన మెన్నటికిన్నీ కూడా తీర్చుకోలేము. తూర్పు మధ్యభాగములో చేరిన అనేక దేశాలు, ఈజిప్టు, సూయజు కాలువ వీటిని మనము నిలుపుకోగలుగుటయే తరువాత మనకు కలిగిన విజయాలకన్నిటికిన్నీ మూలాధారమని నేను నిర్ధారణగా చెప్పగలను. భారతీయులు మనకు సహాయము చేసివుండకపోతే వీటిని మనము నిలుపుకోగలిగి వుండగలడానికి కూడా యేమీ సందేహంలేదు.

నేను ముందు చేయవలసిన పనిని గురించి యీ సభలో హెచ్చుగా చెప్పవలసి చుకోలేదు. విపేకము గల యేనుగ కవకం తెనమీదుగా పోవలసి వచ్చినప్పుడు తన బరువునుఆవంతేమోయగలదా లేదా అని యేనుగ దానిని ముందుగా పరీక్షచేస్తుంది అని అమెరికాగారు చెప్పారు. అటువంటి రంతెన కనబడితే విపేకముగల ఆయేనుగ దానిని పరీక్ష చేస్తుంది గానిఆలాటి రంతెన దానికి కనబడకపోతే అది మరి దేనిని పరీక్షచేస్తుంది ?

వేలంప్రభువు - అక్టోబరులో రేడియో ప్రసంగము

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:— వేలంప్రభువు రాజప్రతినిధిపదవి స్వీకరించినపిమ్మట అక్టోబరు నెలలో రేడియోద్వారా భారతీయులకొక ప్రకటన గావించెదరు. నవంబరు 15 వ తేదీన భారత శాసనసభల సమావేశమునందుపన్యసించెదరు.

స్థానిక వార్తలు

మదరాసు, సెప్టెంబరు 22:—

ఎ. జె. కింగుగారు, పోలీసుజిల్లా సూపరింటెండెంటుగారు, పింఛను పైకొనుటకు మంగళవారం అక్టోబరు 1 నుండి సెలవొసంగబడిరి.

గవర్నరుగారి యుద్ధ నిధి 20 వ తేదీ సాయంకాలం వరకు రూ 2,63,91,896-0-2 వసూలయింది.

ఆంధ్ర వాణిజ్యసంఘం

సర్ ఎం. విశ్వేశ్వరయ్యగారు, కె. సి. ఐ. ఇ. మదరాసులోని ఆంధ్ర వాణిజ్యసంఘం గౌరవసభ్యులుగ నుండ నంగీకరించిరి.

మదరాసులో వంటచెరకు

మదరాసు నగరానికి ప్రతిదినం 400 టన్నుల వంటచెరకు దిగుమతియగుచున్నది. కనుక యిబ్బంది త్వరలో తొలగవచ్చునని అధికారులు తెల్పుచున్నారు.

పంచాయతీ బోర్డులు

కడపజిల్లాలో ఇటిమూరుపురం పంచాయతీ బోర్డును ప్రభుత్వంవారు రద్దుచేసిరి.

కృష్ణజిల్లాలో జగ్గయ్యపేట పంచాయతీ బోర్డు పునరుద్ధరణ యింకో ఆరునెలవరకు ప్రభుత్వంవారు వాయిదావేసిరి.

ఉత్తర ఆర్కాటు జిల్లాబోర్డు

ఉత్తర ఆర్కాటు జిల్లాబోర్డు అధ్యక్షులు దొరస్వామి మదల్యారు డిటిన్యూగా కొయిలులో నున్నందున, వారు తమ అధికారాలను తిరియగౌండనుగారికి ఒప్పగించిరి. వారు, ఉపాధ్యక్షుడు ఖాళీ అయినపుడు, వేరొకరిని ఎన్నుకొనుటకు సభ జరుపనందున, కొందరు సభ్యులు రిక్విజిషను సభ జరిపి రెండు గ్రూపులవారు యిద్దరు ఉపాధ్యక్షులను ఎన్నుకొరి. ఉభయులు ప్రభుత్వంవారికి రిపోర్టు చేయగా, తగవు లభికంగా నున్నందున, బోర్డు నేల రద్దుచేయరాదో సంజాయిషీ తెలుపగోరుచూ, ప్రభుత్వంవారు అధ్యక్షుడు నోటీసు పంపిరి.

మద్రాసు కార్పొరేషను యునైటెడ్ ఫ్రీలేబరు యూనియన్

పై యూనియన్ సభ్యుల సమావేశం సెప్టెంబరు 11 వ తేదీన వి. వి. హాలు వారణాలో జరిగెను. నూతన కార్యవర్గం ఎన్నుకొనబడెను.

అధ్యక్షులు:- కె. అప్పారావు, ఉపాధ్యక్షులు:- యస్. కె. కళ్యాణరామన్, కుస్. రోశయ్య. కోశాధికారి:- రామన్‌లాల్, ఎ. కందార్. కార్యదర్శులు:- తట్టా వెంకటరాఘవాచారి, కె. వెంకటేశ్వర్లు. కర్మచారి సంఘ కార్యదర్శులు:- ఎ.వి.కుమార్ (యి॥ రేంజి) బి. తిరుపాల్ (ఆ॥ రేంజి)

కార్యవర్గానికి అధ్యక్షులు 16 మంది సభ్యులను చేర్కొనిరి.

కార్పొరేషను కమిషనరుగారివద్దకు ఈ కిందివారలు గల ఒక రాయబారవర్గము పంపుటకు ఎన్నికవర్గము పూర్తి అధికారులు నిచ్చిరి. శ్రీ కె. అప్పారావు, టి. వి. రాఘవాచారి, కె. వెంకటేశ్వర్లు విజయమారి రంగాచారి, భా. లక్ష్మీనారాయణగారలు.

నూతనముగా ఎన్నుకొనబడిన కార్యవర్గాధ్యక్షవర్గపు ప్రథమ సమావేశము యూనియన్ కార్యాలయము నెం. 80 పైడెన్ హౌస్సురోడ్డులో 23-9-43 వ తేదీ గురువారం సాయంత్రం 6 గంటలకు జరుగును.

అమ్మకము

ఆయిల్ యెక్సుపెల్లర్లు, రైస్‌హల్లర్ స్క్రీనులు, కత్తులు (Knives), బ్లేడులు వగైరా అన్నిరకాల ఆకులు విడిభాగములకు మాకు వ్రాసి తెలిసికొనుడు.

హిందూస్తాన్ ట్రేడింగ్ కంపెనీ, 34, రబ్బానిరోడ్డు, లాహోరు.

నోటీసు

1918 ఇండియన్ కంపెనీల ఆక్టు విషయంలోను, బెంగుళూరు, డొనేమను యూనియన్ లిమిటెడ్ ఆన్ రైల్వేస్‌ను లైండింగ్ ఆఫ్ చేయు విషయంలోను.

ఇంతవరకు తమ క్లెయిములను ఋజువు చేసుకొనని పక్షి, ఈ కంపెనీ మెంబర్లకు క్రెడిటర్లకు ఇందుమూలమున తెలియచేయునదేమనగా పైలిక్విడేషనులో ఆఖరుడివిడెండు డిక్లేరుచేయ నుద్దేశింపబడిన

నవయౌవనము

బర్మాన్వర్గా ఎ. పి. యాకుబి గ్రేస్టుడ్ నుండు. రేస్వంతమైన శుంఠిస్వీను నిర్మించి కీలకించిన పరమలకు చక్కిన్నవారు (పార్టి) ఎల్లరును దాంపత్య జీవనమునుబట్టి ఆనందమును పొందుదురు. వెల కీపా రు. 10/-
మదనమంజరీఫార్మసీ, 184, సైదాబాదు, మద్రాసు
ఏజంటు:—శ్రీనివాస స్టోర్స్, ఎల్ స్ట్రీట్, వాల్టాలోపు.
కాకినాడ:—లక్ష్మీనారాయణ అండ్ కో.
నాలుగుండ్రి: ఈశ్వరదాసు అండ్ కో., మెయిన్ రోడ్డు.
పాలకొల్లు:—బాంబే క్రిడింగ్ కంపెనీ.

మలోలినా

మలేరియా, కాలఆజార్, అప్పుడప్పుడు వచ్చు పురాణజ్వరము లివర్, స్ప్లీను ఉబ్బరము, కామెర్లు వగైరాలకు దివ్యమైన టానికు. క్వినైన్ వలె దీనివల్ల దుర్గుణములు కలుగవు. జ్వరాన్ని, జ్వరలక్షణాలను త్వరలో పోగొట్టును. మలేరియా జ్వర పీడితులకు గర్భిణీ స్త్రీలు కూడ వాడవచ్చును.
RAYMANN LABORATORIES, Post Box No. 12210 Calcutta.
సోల్ డిస్ట్రిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ, (2) తణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

సులభమార్గము
దగ్గు, ఆయాసము నివారించుకొనుటకు
కాశ్మీర్ ఒక్కటే
అన్నిచోట్ల దొరకును.
శ్రీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

చదివి ఉచితంగా వాడి చూడండి!
ప్రొఫెసర్ జేమ్సు ఎలక్ట్రో-టానిక్ వెరల్సు (రిజిష్టర్డు)
ఉచితంగా వాడి చూడండి.

నరాల బలహీనత, నుండెదడ, తల తిరుగుట, గుండెలోపోట్లు, శుక్రనష్టము, పల్చని రక్తము, నడుమునొప్పి, ఆకలి లేకపోవుట, యిత్యాది చిహ్నాలేమన్నా మీకు కనిపించిన ప్రొఫెసర్ జేమ్సు ఎలక్ట్రో టానిక్ వెరల్సు (రిజిష్టర్డు) ఉచితపాకెట్టుకి పోస్టేజికి గాను నాల్గణాల స్టాంపులుపంపి తెప్పించుకొని 2 రోజులు వాడి దానియొక్క అద్భుతమైన గుణాన్ని గమనించండి. 40 వెరల్సు సీసా రు 2/- పోస్టేజివగైరాలు వేరు. No. C
ఆంగ్లోఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ, బాంబాయి 2.

రైటు ఆనరబుల్ మార్క్విస్ ఆఫ్ జట్ లాండ్ ఎక్సు సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఫర్ యిండియాగూ, బెంగాలు గవర్నరుగా నున్న ప్పుడు యిట్లు ప్రశంసించిరి:—
"నేను 1920 సం॥ జులై 17-వ తేదీన శక్తి ఔషధాలయము సందర్శించితిని. వారు ఔషధాలను ఫ్యాక్టరీలో తయారు చేయుటం చూచి బాగా ఆశ్చర్యపోతిని. మధురబాబు, పురాతన వాస్త్రశాస్త్రముల పరిశీలించి ప్రశస్తమయిన ఔషధాలను తయారు చేయించుచున్నారు."

మృతసంజీవని సుర

పిత్తానికి, అన్నిరకాల లివర్ వ్యాధులకు, నరాలబలహీనత మొదలైన వ్యాధులకు దివ్యమైన ఆయుర్వేద బలవర్ధకాసవము. గొప్ప జబ్బుచేసి కొంచెం కొంచెంగా కోలుకుంటున్నవారికి జవ్వంగా పని చేస్తుంది. పింటు రు. 2-8-0, క్వార్టరు రు. 4-8-0. అది నీళ్లకువలె తెల్లగా నుంటుంది.

అధ్యక్ష మధుర బాబూస్

శక్తి ఔషధాలయ, ఫక్కా.

ఇండియా, బర్మాలలో అంతటా బ్రాంచీలు కలవు.

ప్రొప్రయిటర్లు:—మధుర మోహన్, లాలీ మోహన్, ఫణీంద్ర మోహన్ ముఖోపాధ్యాయ, వక్రవర్తి.

గుడిపాడు హత్యకేసు

ముగ్గురు ముద్దాయిలకు ద్వీపాంతరవాస శిక్ష

(మా విలేఖరుల వద్దనుండి)

కడప, సెప్టెంబరు 18:—

కడపజిల్లా సెషన్సు జడ్జిగారైన శ్రీ ఎ. అనంతరాము అయ్యర్ గారు కడపజిల్లా గుడిపాడు హత్యకేసులలో 4 ప్రత్యేక తీర్పులను 4 కేసులలో ఒడగిరి. గ్రామములో పార్టీలు ఏర్పడినందువలన గత ఫిబ్రవరి నెల 26 తేది ఈ నాలుగు హత్యలు జరిగినవి. ఒక పార్టీకి సంకటాచలమయ్య నాయకుడు మరొక పార్టీకి వి. పుల్లారెడ్డి నాయకుడు. ఫిబ్రవరి 26 తేది సంకటాచలమయ్య తన పొలమునకు పోవుచుండగా హత్యగావించబడెను. సంకటాచలమయ్య హత్యకాగానే ఎదుటి పార్టీ వారిలో ముగ్గురు వెంటనే హత్యకావింపబడిరి.

ఉరికిరుకుతో చేరిన నేరములలో కావలసినంత స్థిరమైన సాక్ష్యము ఈ కేసులలో లేదనియు, సంకటాచలమయ్య: ఈశ్వరయ్యగార్ల హత్యకేసులలో సంబంధించిన 11 మంది ముద్దాయిలు విడుదలచేయబడిరి. వి పీటయ్య హత్యనేరమునకు సంబంధించి 4 ముద్దాయిలుకూడ విడుదలచేయబడిరి.

గోపిరెడ్డి పీరారెడ్డి హత్యకేసుకు సంబంధించిన 9 మంది ముద్దాయిలలో టి. సుబ్బన్న, యన్. సుబ్బన్న లల్ల చిన్నవాడకు ముద్దరికి ద్వీపాంతరవాసశిక్ష యివ్వబడెను. తక్కిన 6 మంది ముద్దాయిలు విడుదలచేయబడిరి:

పల్లెకు ప్రాసిక్యూటర్ అయిన శ్రీ టి. కుం. శేషాద్రిగారు ప్రాసిక్యూషన్ జరిపిరి. శ్రీ కే. పి. ఫణిరావు, శ్రీయుతులు వి. కృష్ణమాచార్లు బి. విశ్వనాథయ్య, ఆర్. రంగనాథన్, కే. యం. దొరస్వామిఅయ్యంగారు, యన్. పంపాపతిశాస్త్రి, వి. రాండారెడ్డి, ఉ. ఈశ్వరయ్య, రావు బహదూర్, టి. వి. రంగస్వామి అయ్యంగారు వీర్లు ముద్దాయిల పక్షము వాదించిరి.

బిలాసపూరు ఆంధ్రసమాజం

బిలాసపూరు, సెప్టెంబరు 15:—

పైసమాజంవారి ఆధ్వర్యమున ఈనెల 8 మొదలు 18 వరకు గణపతి నవరాత్రి ఉత్సవములు జయప్రదముగ జరుపబడెను. శ్రీ సూర్యనారాయణ పాత్రోగారి హరికథలు, స్థానిక ఆంధ్రమహారాష్ట్ర బాలికల నృత్యవాద్యప్రదర్శనములు, శ్రీ భాగవతుల నరసింహమూర్తిగారి ఏకపాత్రాభినయము, హిందీ హరికథలు జరిగినవి. 12-వ తేదీ శ్రీ కె. రాజగోపాలుగారు 800 మంది పేదలకు అన్నదాన మొనర్చిరి. అని కార్యదర్శి శ్రీయుత యడవల్లి రామమూర్తిగారి వ్రాయుచున్నారు.

ప్రకాశకులకు ఆం. గ్రం. సంఘం కార్యదర్శి విజ్ఞప్తి

పెదపాలెంనుండి ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘం కార్యదర్శి పాతూరి నాగభూషణగారు లిట్లు వ్రాయుచున్నారు:—

గ్రంథాలయములలో సంచదగు తెలుగు పుస్తకముల జాబితాను ప్రకటించు సంకల్పముతో ఇందు కనకూలించు గ్రంథములు గల కార్యస్థానమునకు—అనగా పెదపాలెం (రయూ) దుగ్గిరాల బిళ్లామాకు పంపవలసిందిగ గ్రంథకర్తలకు ప్రకాశకులకు పత్రికల ద్వారా విజ్ఞప్తి చేసియుంటిమి. ఇందువలె గొందరు తమ పుస్తకముల జాబితాలు మాకు పంపుచున్నారు. గ్రంథముల జాబితాలు పంపుచున్నారు. గ్రంథముల జాబితాలు పంపుచున్నారు. గ్రంథముల జాబితాల

బస్సు స్పేర్ పార్టులు దొరకనందున ఇబ్బంది

మద్రాసు కార్పొరేషను తీర్మానం

మదరాసు, సెప్టెంబరు 22:—

మదరాసు కార్పొరేషనుసమావేశం నిన్న సాయంకాలం జరిగినపుడు, మదరాసులో బస్సులమరమ్మత్తునకు స్పేరుభాగాలకు, ట్రాలు ఆర్డరువలన సులభంగాలభించక చిక్కులు కలుగుచుండుట గూర్చి చర్చ జరిగెను. నగరంలో బస్సులు మరమ్మతులు సరిగ జరుగనందున ప్రజలకు చాల యిబ్బంది కలుగుచున్నందున, ప్రభుత్వంవారు తగు ఏర్పాటులు చేయవలెనని కోయంబటూరు వంగల్వరాయుడుగారు తీర్మానం ప్రతిపాదించిరి. బస్సులు సరిగా సకాలమున నడుపనందున కార్పొరేషను సభ్యులు సభకు రాజీనామా యున్నారని గూడ తెలిపిరి. బస్సులస్పేరు భాగాలు పుష్కలంగా లేకపోలేదు. కాని కంట్రోలు ఆర్డరువలన అవి లభించుట కష్టంగా నుందని తెలిపిరి. వి. చక్రయ్య చెట్టిగారు బలపరిచినతరువాత తీర్మాన మంగీకరించబడెను.

పెరియపాల యత్తమ్మను కోవిలచేయందు (కొరుకుపేట) యిటీవల కాలిపోయిన పాకల స్వంతవారలకు యాభై 300 యిన్నులకు సి. పార్థసారథి నాయకరుగారు ప్రతిపాదించగ అంగీకరించబడెను.

ట్రిప్లికేనులో ఒక యింటిస్థలం గూర్చిన దావా వ్యవహారమును, యింకో వ్యవహారమును సభవారు రహస్యముగ చర్చించిరి.

కమిషనరువద్ద పెర్సనలు అసిస్టెంటు ఉద్యోగకాల పరిమితి ముగియుచున్నందున, వారిస్థానే ఒక డిప్టీకలక్టరుని పంపవలసిందిగా ప్రభుత్వం వారిని కోరునట్టి వేరొక తీర్మానం చర్చకువచ్చెను. ఈ విషయము మీద చర్చింపరాదని ఎం. దామోదరం నాయుడుగారు ప్రతిపాదించగా ఓటిపోయెను. డిప్టీకలక్టరుని పంపరాదని సూచించుచు కేవలం తీర్మానము దామోదరం నాయుడుగారు ప్రతిపాదించిరి. దానిపై చర్చ జరుగుచుండగ, సభ్యులసంఖ్య తగ్గినందున సభ ముగిసెను.

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్ల బట్ట, నడుమునొప్పి, ఋతు సంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి మంచి బలమును కలుగజేయును
నిధి యనింధూరము
శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

బిళ్లల మెషిన్

గవర్నరుగారి సర్జను, అస్సాం గవర్నమెంటు పి. హెచ్. డైరెక్టరు, టాటా బిరస్ & స్టీల్ కంపెనీ లిమిటెడ్ వారిచే ప్రశంసింపబడినది.

నికిల్ ఇత్తడితో చేయబడినది. 25 తు॥లు తూచును. చాలాకాలం పనిచేయును దీనితో పనిచేయుట సులభం. యాస్పిరిన్, క్వినైన్ వంటి ఆకారమున 5/16" & 3/8" జనమీటర్లలో 1/2 మొదలు 10 గ్రెయినుల వరకు బిళ్లలను అన్నిరకాల చూర్ణము, గట్టి పేస్టు నుంచి చేయవచ్చును. గంటకు 800 బిళ్లలు తయారుచేయును.

నిఖరం వెల రు. 16, పోస్టేజి రు. 0-12-0. ½ మొదలు 4 గ్రెయినుల బిళ్లలు చేయు మెషిన్ రు 8/-లు; 5 మొదలు 10 గ్రెయినులది రు. 10/-. నిచ్చనిదో డబ్బు వాపసు చేయబడును.

THE TABLET MACHINE WORKS,
P.O. Kayasthan Road, Cawnpore.

పండిత నూరిరాయవాడ్గారి ఆయుర్వేదనిలయము
అన్ని ఆయుర్వేద ఔషధములదొరకును. అగ్నివ్యాధులకు నికిలుదయబడును.
బెజవాడ

చర్చలు సమీక్ష

(1-వ పేజి తరువాయి)

కారణము మన మిత్ర విమానబల మెన్నియో నట్లు ఇనుమడింప కేసుకొనుటయే. గత 12 మాసములలో మన విమానములు జర్మనీ పైపోయి ఎన్నిపరిశ్రమలయందుల శిథిలమొనర్చినో, ఎన్ని ఆయుధాగారముల మంటలనో రక్షింపనవి కావు. మన ఉద్ధృతమునకు జంకి జర్మనీ బాంబర్ల నిర్మాణమునకు బరులు ఫైటర్ల నిర్మాణమున బడినది. ప్రధానమైన ఏశత్రు సైనికలక్ష్యముగాని మనము దడచువారము కాము. ఇందు మనకు వచ్చు నష్టములకు సంసిద్ధులమయ్యే యుంటిమి 1944 సంవత్సరము లోపున ఈ ప్రతిజ్ఞను నెరవేర్చలేకపోయి, అంతకు పూర్వమే సాధించితిమా ఇక చెప్పవలసినదేమున్నది? దీనికి తోడు అటు 2 నేలమైళ్లరంగమున రవ్వను నేన ముందునకు లంఘించుచున్నది.

అప్రమత్తులమై యుండవలెను

ఈ విజయానందముచే మనకు రానున్న ప్రమాదములను మరవరాదు. హిట్లరు మొదలు ఉపనాయకులందరూ నోరు విప్పినపుడెల్ల ఏమేమో రహస్యాస్త్రములనూ, మారణాస్త్రములను మనపైకి వదలెదమని బెదించుచున్నారు. తాటాకుల చప్పుళ్లకు రుండేళ్లు బెదరునా?

క్రొత్తరకం బాంబులు

శత్రువు నాకలపైనవనూ, తీరమున నూ గూడా క్రొత్త విధమగు బాంబులను ప్రయోగించుచుండుట అనుభవమునకనుచున్నాము. అవి అంచెలంచెలుగ వదలుచుండును. ఇంతవరకు శత్రువు యెత్తులకు ప్రతి యెత్తుల వేయుచునే యున్నాము. క్రొత్త క్రొత్త విధమున, క్రొత్త క్రొత్త రీతుల శత్రువు దాడి జరుపునని తెలుసుకొనిమనమందర మందులకు సంసిద్ధులము కావలెను.

సముద్ర యుద్ధము

సముద్రమున మనస్థితి శత్రువునకు ఉపద్రవముగ మనకు అనుకూలముగ తిరిగినది. యుద్ధమారంభ మైనప్పటినుంచి యు-బోట్ల ఉపద్రవమునుగూర్చి నేను ఘోషించుచుండెను. మేలో ఉత్తర అట్లాంటిక్‌లో జరిగిన పోరాటముల అనంతరము మరల వాటి చెలరాటము కంటబడలేదు. నాల్గుమాసములగ ఒక్క వర్తకనౌక గూడా మునది మునగలేదు. (హర్షం) సెప్టెంబరు ప్రథమపక్షమున ప్రపంచమం దేప్రాంతమున కాని ఒక్క మిత్రనావకూడా నష్టపడలేదు (దీర్ఘహర్షము) ఈ యుద్ధమునగాని గత యుద్ధమునగాని, ఇట్టి సంఘటన కనివినెరుగము. ఎల్లకాలము ఇట్లే యుండునని నేనను. ఈ మాసాంతమున ఫ్రాంసు జర్మనీలనుండి యు-బోట్ల మందవచ్చి పడనున్నది. మనమైనను మందగొడిగ నుండుటలేదు. అమెరికా సంయుక్తరాష్ట్రములు కెనడా దేశములందలి ఉత్పత్తిఅసమానముగనున్నది 60 లక్షల టన్నులు నౌకలు మనకు వచ్చినవి. మనకు పరిస్థితులు ఇట్లే అనుకూలముగ నున్న యుద్ధారంభమునుండియు మనకు వచ్చిన నౌకానష్టము నలతనుండియు కోలుకొన్న వారమయ్యెదము. మన దిగుమతులను సంపదనుగూడా పెంచుకొంటిమి. ఇట్టి పరిస్థితులకు కారకులైన నౌకాధికారులకు వీరులకు మనజోహారులు.

జపానువై యుద్ధము

క్విబెక్ సమావేశములో జపాను యుద్ధమును తీవ్రతర మొనర్చుటెట్లు అనునదే ముఖ్యముగ చర్చించితిమి. పసిఫిక్ రంగమున పాల్కను న్యూగినీల దండయాత్ర నడచుచున్నది. మెకార్థర్ సీవాని బ్రహ్మాండముగా సంరంభమును నడిపించుచున్నాడు. న్యూజార్జియా, సాలమువా లేప్రాంతముల మన సేనలు దిగుటతో శత్రుసేన వెనుకంజ వేసినది. కిస్కా మనచే జిక్కుటతోడనే అలూషియన్ దీవులనుండి జపానుసేనలు చీకటిమాటున పారిపోయిరి. ప్రాణరక్షణము వారి సంకల్పమైనట్లున్నది. క్రొత్త ప్రదేశముల జయించుటతో జపానుకున్న నౌకాబలము చాలకున్నవి. వారి నష్టములు మితిమీరుచున్నవి. ఇక ఆగ్నేయ ఆసియా సంరంభమునకు క్విబెక్ సమావేశమున మౌంట్ బాటన్ నియామకము జరిగెను. ఇతను త్వరలోనే ఇండియాను పోవును. మొదట ఇతని ప్రధాన కార్యస్థానము ఢిల్లీలో నుండును అట్లయిన భారత ప్రభుత్వముతో సంప్రదింపులకు హెచ్చు వీలుండును. ఇతని వెంట మరికొంత రథికారు లుందురు.

ముస్సోలినీ పతనం

ఇక మనదృష్టిని మరియొకసారి మధ్యధరా ప్రదేశమునకు సారింతము. జులై 25 వ తేదీ చరిత్రలో చిరస్మరణీయమైనది. సిసిలీలో మనము పూర్తిగ విజయులము గాకమునుపే 21 ఏండ్లుగా నుండిన ముస్సోలినీ ప్రభుత్వము భ్రష్టమై బొడాగ్లియో ప్రభుత్వము వచ్చెను. జనేంగితము నెరింపవారు సంధి చేసుకొనగోరుచుండిరి. అట్టి ఎడ పర్వతాల జర్మనులు సరోనము దరిలిరి. అయినను ఇటలీ శరణాగతితో మన సైనికుల రక్తపాతము గాకుండ ఫాసిస్టుప్రభుత్వ మంతా మొందెను ఆగస్టు 15 వ తేదీన బొ ఇటాలియను కావ్వాయితో జరలు హోదాగల ఒక ఇటాలియను అధికారివచ్చి బొడాగ్లియో ప్రభుత్వ ప్రతినిధిగ చెప్పగాని మిత్రసేనలు ఇటలీలో దిగుటతో తాము జర్మనీ కెదురు తిరిగెదమనియూ అదిమన కెప్పుడు నీలో తెలుపవలసి నదిగను మాడ్రిడ్‌లోని మన రాయబారి సర్ శామ్యూల్ హోర్‌ను అడిగెను. వీనప్పుడు విదేశాంగ కార్యదర్శితో గూడా పెసిడెంటు రూజ్వెల్టు చెంతనుంటిని: లీస్పన్‌లో జనరల్ ఐసన్‌హోవర్‌పోయి ఇటాలియన్ రాయబారిని గూడ అడుగమంతించితిమి దేమరతుగ లొంగినవనే గాని మనకు సమాధానముతో పనిలేదంటిమి. ఈ విషయము స్టాలిన్‌కు గూడా తెలిపితిమి. ఇటలీ జర్మనీ పతిఘటన కట్టెరుటనుండగ ఇదంతయు ఆళసుట ఎట్లో నర్చించుటకే తాను వచ్చితిని ఇటలీ రాయబారి తెలిపి, పోయి తన ప్రభుత్వమున కీసంధివివరముల నెరిగించి ఆగస్టు 31 వ తేదీకి ఈసెన్‌హోవరు ప్రధాన కార్యాలయమునకు వచ్చి సమాధాన మంపెదనని అతడు తెలిపెను. ఇది ఇట్లుండగనే జనరల్ కార్టన్ డివియార్టు తెచ్చిన రాయబారమునకు మన మిచ్చగింపలేదు. అతడు తనను ఖైదీగా పట్టుకోమనెను. గాని అతడు స్వేచ్ఛగా నే మన దేశమున తిరుగుచున్నాడు. వాగ్దానము మేరకు ఆరాయబారి ఆగస్టు 31 వ తేదీకి తిరిగి వచ్చెను. జేమరతుగ లొంగిపోవుటకు అంగీకరించిరి. మన మెప్పుడు దిగుదుమో, మన వ్యూహమేదో మటుకు వారికి తెలుపకీరు. యుద్ధవిరామ ఒడంబడిక వేళ రోంలో అమెరికన్ విమానదళమును దింపి రెండు జర్మనుదళములను హతమార్చదలచితిమి దానికి వారంగీకరించలేదు. ఇది చాలా సాహసమైన వ్యూహమే. ఇటుల వారినిపంపుట చంపుటకే అయినా సిద్ధమయ్యెదంటిమి గాని విమానాశ్రయములు మన కంట్రోలు నందు లేవని తెలుసుకొని దానినంతటినీ ఆపితిమి.

ముస్సోలినీ గాథ

యుద్ధవిరామ ఒడంబడికకు పూర్వము ముస్సోలినీని మన వశమొనర్చుకొనుటకు వీలులేకపోయెను అడుగడుగునకూ జర్మనులు ఇటాలియన్లతో కలసియే తిరుగుచున్నారు. ముస్సోలినీ అరెస్టు అయిన వెంటనే మన వశము చేయుటకే ఆపని వారుచేసిరని అనెనట. అతడు తప్పించుకుపోయుండ బొడాగ్లియో ప్రభుత్వము అన్ని కట్టుదిట్టములు చేసిరి గాని ఆకాశయోధుల విషయమై ఆలోచించలేదు. వారు అశ్రద్ధవహించిరనేము, కాని కాపలివారలు బొడాగ్లియో ప్రభుత్వము ఉత్తర్వులకు తప్పించుకొని పోవునపు డతనిని కాల్చివేయక తమవిధిని తప్పించిరి.

సంధిరక్షతులు

సిరాక్యూస్‌వద్ద సెప్టెంబరు 8 వ తేదీన యుద్ధవిరామ ఒడంబడిక జరిగెను. రోంలో రహస్యముగ మిత్రకార్యాలయమునకు విమానములు వచ్చిపోవుండెను. మన విమాన ఘనశతఘ్నులు ఆగవలసియుండెను. మూడు రాజ్యముల పక్షమున ఐసెనుహోవరు సంతకము మొనర్చెను. 40 రోజులు సంధి బేరములలో వృథా యైనవర్తితి మన్నమాట నిజముకాదు. సాలెర్నోలో దిగుటకు అడివరకే నిశ్చయించితిమి. ఇటలీ శరణాగతి దైవకముగ వచ్చిపడినది. ఇటలీ సామ్రాజ్యము శిథిలమైనది.

ప్రస్తుత పోరాటం

ముస్సోలినీ ఇటలీకి తప్పించుకొనిపోయి జర్మను ఫిరంగుల అండనుంచుకొని ఇటాలియను ప్రజల మెడలపై ఫాసిస్టు కాడిని మరల వైచుటకు యత్నించుచుండుటతో అంతర్యుద్ధ సమస్య వచ్చినది మన మీ సందర్భమున ప్రజలతో బాటు రాజునూ, బొడాగ్లియోను బలపరచవలసియున్నది. (హర్షము) దీనికితోడు రెండవరంగమును ప్రారంభించుటకు సన్నాహములు చేయుచున్నాము. అది ఎక్కడ ఎప్పుడు ఎట్లు ప్రారంభించెదమో తెలుపలేము. అమెరికను మిత్రులతో యోచించి, దక్షిణమునకు తోడు పశ్చిమమునుంచి గూడా బ్రహ్మాండమైన దండయాత్రను సాధించి తీరెదము. కార్సికాలో ఫ్రెంచిసేనలు సార్డీనియాలో మనసేనలు దిగినవి. సార్డీనియాలోని జర్మను సేనలను ఇటాలియనులు తరిమివేసిరి. సాలెర్నోవద్ద మనసేనలు దిగినవన్న మనవిజయ మెంత సన్నిహితమో తెలుసుకొనుడు.

ప్రస్తుతము దక్షిణఇటలీలో పోరు తీవ్రతరముగనున్నది. మిత్రసేనల పురోగమనంతో జర్మనుల బారినుండి ఇటాలియనులు రక్షించబడెదరు. ఇన్ని దేశములకోళ్ళకు కారణమైన నాజీదౌష్ట్యము, ద్రవ్యనుపైన్య దుర్భిక్షములు అణగద్రొక్కవలెను.

అయ్యగారి సోమేశ్వరరావుగారి వీణకచేరి

చెన్నపురి, సెప్టెంబరు 22:—

విజయనగరంవాస్తవ్యులు శ్రీ అయ్యగారి సోమేశ్వరరావుగారు నిన్న సాయంత్రం చెన్నపురి ఆంధ్రమహాసభలో వీణకచేరి జరిపిరి. సర్ విజయా గారు సభకు అధ్యక్షత వహించి సభ తరపున వైణికులకు పండు పూలజల్లను బహూకరించిరి.

శ్రీ పి. వి. ఆర్. శర్మ గారు వైణికుని సభవారి కెరుకపరచుచూ శ్రీ సోమేశ్వరరావు గారు విజయనగరంకళాశాలలో శిక్షణ నొందిరని చెప్పిరి.

సర్ విజయా గారు చెన్నపురి ఆంధ్రమహాసభవారి తరపున శ్రీ సోమేశ్వరరావుగారికి పండు పూలజల్లను ఇచ్చుచు వారు తమ కళాశాలవిద్యార్థి అయినందుకు సంతోషముగా నున్నదని చెప్పి వారి వాద్యమును ప్రశంసించిరి.

గ్రంథనిషేధం

1857 సం॥ "తిరుగుబాటు" అను ఇంగ్లీషు గ్రంథమును ప్రభుత్వంవారు నిషేధించిరి

స్థానికసంస్థల జీవితం పెంచుట

మదరాసు లోకలు బోర్డుల ఆక్టు, మునిసిపాలిటీల చట్టముల ప్రకారం యేర్పడిన బోర్డులు మునిసిపాలిటీలందు సభ్యుల ఉద్యోగ కాలపరిమితి 1943 నవంబరు 1 వ తేదీతో అంతమయ్యేవారు, 1944 నవంబరు 1 వరకు సభ్యులుగ నుండునని ప్రభుత్వంవారు ప్రకటించిరి.

శ్రీమురళీ కృష్ణా పిక్చర్స్ కర్నూలు
వారి నూతనప్రయత్నములలో శాస్త్రయుక్తంబను
శ్రీనివాసవి కన్యకాపరమేశ్వరి విశ్వరూపం
అను తెనుగుచిత్రమును, మద్రాసునందు త్రియత్ర పరమ విద్యావిశారద, శిల్పకళా నిధి, కవిసామ్రాట్, సోదాలాలరావుగారి ఆధిపత్యముగా నవంబరులో ప్రారంభమగును. మ్యూజిక్ డైరెక్టర్లు ఎం. వెంకటరావుగారు, అసిస్టెంటు ఎం. నాగభూషణంగారు. తారాగణము:- బాలాజీసింగ్‌గారు, కె. బి. ఫిలిప్‌గారు, ఎం. వి. రాఘవగారు, ఎం. నాగరాజు, ఇ. గోవిందరాజు, ఆంజనేయులు కార్యులు, జి. ప్రసన్నరావు, ఐ. శ్రీనివాసరావు, ఎ. లక్ష్మీనారాయణ భాగవతార్, టి. శ్రీనివాసులు, అవసరి, మాదిశ్యాల వాసు, డి. సూర్యప్రకాశరావుగార్లు. జి. హనుమాయమ్మ గుప్త, కె. రమణమ్మ తాళూరుగుప్త, మార్కాపురం, శ్రీమతి కమలం, నెల్లూరు, శ్రీమతి వాసూర్జేవి, కె. ఎ. పూర్ణిమశాస్త్రిగారు, రాజ్యశ్రీ, రత్నరాయి, జి. శ్యామల.
శ్రీ మురళీ కృష్ణా ఆఫీసు, వంగోలు, గుంటూరు జిల్లా.

కీ॥ శే॥ కాశీనాథుని
నాగేశ్వరరావుగారు
టీకా తాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితముగా రచియించిన
శ్రీమద్భగవద్గీత
(తృతీయ ముద్రణము)
కద్దరుబైండు వెల రూ. 2-0-0.
ప్యాకింగు పోస్టేజితోసహా రు 2-8-0 పంపిన కాపీని అన్ రిజిస్టర్డు ద్వారా పంపబడును.
వి. పి. ద్వారా పంపబడవు.
దొరకువారు:
ఆంధ్ర గ్రంథమాల,
పోస్టు బాక్సు నెం. 212, మద్రాస్.



ఉదయపూరులో స్నానఘట్టము
హమామ్‌సబ్బుయొక్క సూతనాకారమును గమనింపుడు. దానిలక్షణం దు ప్రత్యేకమే మరి మార్పు కనిపించేలేదు.
ఉదయభానుని సహస్రకిరణములు ఉదయపుర స్త్రీజనంబులు కొలనులను జేరుతరి, వారి విధిధ రంగుల వలువలపై మెరయుచుండును.
సువాసనమిళితమై, హాయి నిచ్చు చల్లని, హమామ్‌సబ్బుతో తమ మోములను ప్రతిదినము శుభ్రపరచుకొనుటచే ఈ హిందూదేశపు వనితలముఖపద్మములు భానుని సహస్రకిరణములలో, సొగసుతో ఒప్పారుచుండును.
టాంకో సేల్స్ డిపార్టుమెంటు, మద్రాసు, సికింద్రాబాదు.
ALTA PRODUCT
హమామ్
మీ స్నానమునకు యోగ్యమైన గొప్ప సబ్బు.
T. S. 2986

పార్కర్ ఫౌంటెన్‌కలం
ఉచితం.
రోజ్‌పైన్ (టానిక్) నరాలకు బలము నిచ్చు శ్రేష్టమైన టానిక్. స్వల్పకాలంలోనే 5 నుంచి 10 పౌండ్లవరకు తూకం హెచ్చింపును. మీ ఆరోగ్యం 100 కి నూరు పాళ్లు వృద్ధిపొందును. వెల సీసా 1-కి రు. 3-8-0 పోస్టేజి ఉచితం. మీకు జీవశక్తి, జ్ఞాపకశక్తి శరీరబలము తగ్గినచో నిరాశచెందవద్దు. ఇదియే మంచి తరుణము. "రోజ్‌పైన్" అందరికి తెలిసేటట్లు చేయుటకు, ప్రతి పట్టణంలోనుండు గా కొన్నవారిలో కొందరికి ఒక 'పార్కర్' ఫౌంటెన్‌కలము యివ్వబడును. మీకు "పార్కర్" ఫౌంటెన్‌కలం ఉచితంగా పొందాలనుకుంటే "రోజ్‌పైన్" బొమ్మధానికి ఆర్డరును నేడే పంపుకొనండి. కంపెనీ నిబంధనల ననుసరించి మీకీ బహుమతిని పంపుదుము. జీవితంలో యిట్లాంటి అవకాశం కలగటం అరుదు. ఆర్డర్లు ఇంగ్లీషులోనే పంపుకొనుడు. 10 (2-79)
THE MANCHANDAY & CO.,
Ferozepore City (N. 1.)
మరా:-వి. పి. పార్సిలు తీసుకునే ముందు పార్సిలు మీద "మొదటి కొనుగోలుదారు" ("FIRST PURCHASER") అను రిమార్కు చూచుకొనుడు.

గర్భవతులును, పాలిచ్చు తల్లులును ఎట్టి ఆహారమును తినవలెను.
ప్రతి గర్భవతియు కొన్ని విషయములను ప్రత్యేక జాగరూకతతో గమనించవలెను, చాల ప్రధానమైన అట్టి విషయములలో ఆహార మొకటి. మలబద్ధమును చేయునట్టియు, సులభముగా జీర్ణముకానట్టి పదార్థములతో గర్భవతియొక్క జీర్ణశక్తికి హెచ్చుశ్రమ నివ్వగూడదు. ఆమెఆహారము యథాతథముగా నుండి, పుష్టికరమై తేలికగా జీర్ణము కావలెను.
ఎల్లెడల డాక్టర్లును, నర్సులును బాలింతలకు శ్రేష్ఠమైన ఆహారముగా హార్లిక్సును కనుగొనిరి. పిల్లలకు పాలీయగోరు తల్లికి హార్లిక్సు అమూల్యమైన ఆహారము. పోషణకు బలము పదార్థములన్నియు దానియందుండుటచే, హార్లిక్సు తల్లిపాలను అభివృద్ధిచేయును. హార్లిక్సు క్షీణించుచున్న శక్తిని, నీరసించిన నరములను పునరుద్ధరించును. ఎంతో రుచ్యమైన దగుటచే, ఎట్టి మందమైన ఆకలియైనను హార్లిక్సు ప్రజ్వలింపజేయును. నేడే హార్లిక్సును మీ మామూలు కెమిస్టులనుండి గాని, స్టోరునుండి గాని తెప్పించుకొనుడు.
హార్లిక్స్ సరియైన పోషణకు
No. H. 4146

ఉత్తమమైన ఔషధ సలహా ఉచితము
సాహిత్యోపాధ్యాయ కవిరాజ శ్రీ రాజాని శాంతో విశ్వాస్, వైద్యశాస్త్రి, కవిభూషణగారు, బెంగాలులో సుప్రసిద్ధ గవర్నమెంటు రిజిస్టర్డు ఆయుర్వేద వైద్యులు (రిజిస్ట్రేషన్ నెం. 6001, కలకత్తా) దినము తెలిపిన స్థలమునందు ఆయా తేదీలలో మకాము చేయుదురు.
23-9-1948, 24-9-1948 } ఆవనిగడ్డ: వెన్నగిరి రామయ్య పాపువద్ద. ఉదయం గం. 8 ల నుంచి గం. 11-30 వరకు సాయంత్రం గం. 3-30 నుంచి గం. 7 ల వరకు.
మీ వ్యాధి యెంత దీర్ఘకాలముదైనా, ముదిరిపోయినా ఫరవాలేదు. ఈ వైద్యుని సలహా తీసికొని సాదన ఔషధాలయవారి శ్రేష్ఠమైన శుద్ధ ఆయుర్వేద ఔషధములనువాడినచో, మీకు తిప్పక గుణము కలిగి మీరు కోల్పోయిన ఆరోగ్యాన్ని తిరిగి సంపాదించుకొనగలరు.
ఔషధాలయపు అధ్యక్షులు:
డాక్టరు జోగీశ్ చంద్రఘోష్ ఎం. ఏ., ఆయుర్వేదశాస్త్రి. ఎఫ్.సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా) యిదివరలో భగల్‌పూరు కళాశాలలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.
సాధనౌషధాలయ-ఢక్కా
బ్రాంచీలు, ఏజన్సీలు యిండియాలో అంతటనూ, విదేశాలలోను కలవు
ఆంధ్ర, దత్తమండలాలు, నైజాం రాష్ట్రాలకు సోల్ ఏజంట్లు:—
శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ మార్టు
రేపల్లె (గుంటూరు జిల్లా).

నవలలు-నాటకములు-కథలు-
నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 26 కథల పుస్తకములు ఇందుకు నిదర్శనములు. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

కామాగ్నిరసాయనం
మాత్రముతో పోయెడి శక్తిని నిలిపి పలుచబడిన వీర్యమును గట్టిపరచి రక్తశుద్ధి, కండపుష్టి, నరములబిగి, వీర్యవృద్ధి, రతిదారుఢ్యము కలిగించును. సీసా 1-కి రు 3/-పోస్టేజితో. పి. ఆర్. మెడికల్ హాల్, రామచంద్రపురం తూ॥గో॥



DIAMOND T
మోటారు ట్రక్కులు
డైమండు T బ్రేడుమార్కుగల, యీ ప్రసిద్ధమైన మోటారుట్రక్కులను 30 సంవత్సరములకు పైగా నిర్మించుచున్నాము. శాంతి చేకూరడంతోటే, మీకొరకు మేము తయారుచేసే క్రొత్త ట్రక్కులు మీకు దీర్ఘకాలం బాగా పనిచేయునని నమ్మవచ్చును. సరసమైన ధరకు అమ్మబడును. అవి అందముగానుండి దివ్యంగా పనిచేయును. అవి మీ అభిరుచికి నిదర్శనముగాను, మీ వ్యాపారానికి లాభదాయకముగాను నుండును.
అన్నిరకాలు...అన్నిసైజులు...1 నుంచి 20 టన్నులవరకు...
డీసెల్ అండ్ పెట్రోలుపవర్, ప్రత్యేక బస్సు మోడల్సు.
DIAMOND T MOTOR CAR CO. CHICAGO, ILLINOIS, U. S. A.
No. 592.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.